18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 25 మార్చి 2025 | పేజీలు 13

## శ్రీవారి హుండీ ఆదాయం
# రూ. 82.64 లక్షలు

కదిరి, మేజర్ న్యూస్ :

పట్టణంలోని ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి సంబంధించిన హుండీ ఆదాయం సోమవారం ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు హుండీ ద్వారా కానుకలు సమర్పించడం జరిగింది. రూ. 82, 64,892 లు నగదు, 12 గ్రాముల బంగారం, 32 గ్రాముల వెండి తో పాటు విదేశీ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 21, కెనడా డాలర్స్ 20, ఆస్ట్రేలియా 20 డాలర్లు, ఉమెన్ కంట్రీ 7 రియల్ హుండీ ద్వారా వచ్చినట్లు వారు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ప్రసాద్,



కెనరా బ్యాంక్ మేనేజర్ అనంత బాబు, బ్యాంకు సిబ్బంది, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## ఆ కార్ల అద్దెలు చెల్లించండి..
# మహా ప్రభో!?

కార్యాలయాల చుట్టూ 11 నెలలుగా కాళ్లు అరిగేలా తిరుగుతున్న కార్ల యాజమానులు



- అటు ఎస్పీ కార్యాలయం ఇటు కలెక్టర్ కార్యాలయం ఒకరిపై ఒకరు నెట్టివేతలు
- పలుసార్లు స్పందనలో విన్నపాలు
- నేటికీ కొలిక్కిరాని రూ. 3.65 లక్షల బిల్లు
- ఇది తాడిపత్రి ప్రాంతంలో అల్లర్లు జరగకుండా అద్దెలకు ఏర్పాటు చేసుకున్న ఎస్కార్ట్ వాహనాల గోడు

ఏరు దాటాక తెప్ప తగిలేయడం అంటే బహుశా ఇదేనేమో.! అత్యవసరమని అద్దె ఇస్తామంటూ ఆ వాహనాలు తెగ వాడేశారు. తీరా డబ్బు చెల్లించాల్సి వచ్చేసరికి ఒకరిపై ఒకరు ఆ కార్యాలయపు సిబ్బంది నెట్టివేతలే పనిగా పెట్టుకోవడంతో ఆ ఎస్కార్ట్ వాహన అద్దె యజమానుల గోడు వర్ణనాతీతంగా మారింది. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక, ఆ వాహనాల కోసం చేసిన అప్పు తీర్చలేక ఆ కార్యాలయం ఈ కార్యాలయం అనే తేడా లేకుండా అటు కలెక్టర్ కార్యాలయం ఇటు ఎస్పీ కార్యాలయం తిరుగుతూనే అక్కడి అధికారుల ఆదేశాల మేరకు ఆ బిల్లుకు సంబంధం ఉన్న ఎంటీఓ, డిటిసి కార్యాలయాలు జిల్లా ఎస్పీ మొదలు జిల్లా అదనపు ఎస్పీ, ఎఆర్ డిఎస్పి ఇలా వారు వీరు అని తేడా లేకుండా జిల్లా అధికారుల అందరి చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి అలసిపోయారు.

అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్

03



జిల్లా కలెక్టర్ కు బాధితులు సమర్పించిన అర్జీ

ప్రస్తుతం ఆ శాఖల అధికారులు సమస్యకు పరిష్కారం చూపించాల్సింది పోయి మాకు సంబంధం లేదు అంటే మాకు సంబంధం లేదు అంటూ ఒకరిపై ఒకరు నెట్టి వేస్తుండడంతో అద్దె వాహనదారులు కన్నీటితో "మేజర్ న్యూస్" వద్ద విన్నవించుకున్నారు.



**ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే...**
2024 సాధారణ ఎన్నికల కౌంటింగ్ అనంతరం పూర్తి ఫలితాలు వచ్చిన తర్వాత తాడిపత్రి నియోజకవర్గం లో ఎలాంటి గొడవలు జరగకుండా అల్లరి మూకలను అదుపు చేయడా నికి జిల్లా పోలీస్ కార్యాలయం వారు అద్దె ప్రాతిపదికన 26 రోజులపాటు ఆరు ఇనోవా వాహనాలను తీసుకున్నారు.



## అధైర్య పడకండి, రైతులకు అండగా ఉంటాం : మంత్రి

**అరటి పంటలను ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, జేసీ శివ్ నారాయణ్ శర్మతో కలిసి పరిశీలించిన మంత్రి ఎస్.సవిత**

అధైర్య పడకండి,రైతులకు అండగా ఉంటామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత రైతులకు భరోసా ఇచ్చారు.

05

అభివృద్ధి పేరు మీద చిత్రావతి నది నుండి తరలిస్తే నది పరివాహక ప్రాంతం లో రైతులు సాగుచేస్తున్న పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. చిత్రావతి నది ప్రరివాహక ప్రాంతం అయినా రామన్న పల్లి, పాపిరెడ్డి పల్లి బుదిలి గ్రామాల లో ని రైతులు నదిలో ఫిల్టర్ బోర్స్ఊట బావులు ఏర్పాటు చేసుకుని వందలాది ఎకరాలలో వ్యవసాయం చేసున్నారు.

## ఇసుక తరలిస్తే..
# ఈ పంటలు ప్రశ్నార్థకమేనా?



02



## అక్రమార్కులకు
# శిక్ష తప్పదు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- జిల్లాలోనూ బయటపడుతున్న వైసీపీ అక్రమాలు
- చట్ట ప్రకారమే కేసులు నమోదు
- తప్పు చేయకుంటే భయమెందుకు?
- కాంగ్రెస్ వైపు జగన్ చూపు
- రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత : మంత్రి సవిత

పెనుకొండ మేజర్ న్యూస్ : జిల్లాకు సంబంధించి జగన్ ప్రభుత్వంలో జరిగిన స్కామ్‌లు, భూకబ్జాలు బయటకు వస్తున్నాయని, తప్పు చేసిన అక్రమార్కులందరూ చట్ట ప్రకారం శిక్షకు గురికాకతప్పదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్రంలో

మిగతా 3లో

## టెన్త్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం ఆర్డీఓ కేశవ నాయుడు పరిశీలించారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.మండలంలో ఎంతమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించే తరగతి గదుల్లో ఏమైనా అసౌకర్యాలు ఉన్నాయా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కృష్ణయ్య,నారపరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసమూర్తి,హెచ్ఎంలు రవికుమార్ నాగేష్, వీఆర్వోలు నిరంజన్ రావు,శివరాం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ విశిష్ట నెంబర్ కోసం దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి విజయకుమార్



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలోని రైతులు అందరూ విశిష్ట నంబర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సోమవారం విజయ్ కుమార్ తెలిపారు, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ..మండలం లోని అన్ని గ్రామాల్లో వున్న 12171 రైతులు వుండగా ఇంతవరకూ 2755 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకున్నారని ఇంకనూ 9416 మంది రైతులు తొందరగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఇప్పుడు అన్ని గామాల్లో 3 ఓటీపీ లు వస్తున్నాయని రైతు విశిష్ట నెంబర్ ను తమ తమ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో తప్పని సరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు,ఈ నమోదు కార్యక్రమము జాతీయ స్థాయిలో 29 రాష్ట్రాల్లో మరియు 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగుతున్నదని, రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే అన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అనగా పంట నష్ట పరిహారం, పంటల బీమా, సబ్సిడీ విత్తన పంపిణీ, ఎరువుల పంపిణీ, మరియు వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీ మొదలగుఅన్ని కార్య క్రమాల్లో ఈ రైతు విశిష్ట నెంబర్ ద్వారానే జరుగుతాయిఅని తెలిపారు. కావున కూడేరు మండలంలోని 12 రైతు సేవా కేంద్ర పరిధిలోని రైతులందరూ ఈ నమోదును త్వరగా పూర్తి చేసుకోవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈఓ శైలజ పాల్గొన్నారు.

## నక్కలపల్లి గ్రామంలో పి4 సర్వే గ్రామసభ, చైల్డ్ మ్యారేజ్ కమిటీ ఏర్పాటు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రా మంలో గ్రామ పంచాయతీ కార్యా లయం నందు పి4 సర్వే పై, చైల్డ్ మ్యారేజ్ కమిటీ గురించి సర్పంచ్ రామి రెడ్డి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మహిళా పోలీస్ హిమబిందు ఏఎన్ఎ నిర్మలాదేవి అంగన్వాడీ టీచర్లు సుధా, సావిత్రి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు పి4 సర్వే గురించి తెలుపుతూ గ్రామంలో వెనుకబడిన కుటుంబాలు 20 శాతం సర్వే చేసి ప్రభుత్వం వారికి ఆర్థికంగా జీవనోపాధి మెరుగుపరచడానికి ప్రభుత్వ, ప్రవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడానికి సర్వే చేయడం జరిగిందని తెలిపారు అనంతరం బాల్య వివాహ నిరోధిక మరియు నియంత్రణ కమిటీ ఏర్పాటు గురించి మాట్లాడుతూ గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల బాలికలకు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని బాలికలకు బాల్య వివాహాలు నివారించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఇందులో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామస్థాయి, వార్డ్ స్థాయి సభ్యులు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జీఎంఎస్ కే, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు ఏడబ్ల్యూడబ్ల్యూ పంచాయతీ కార్యదర్శి తో కలిసి కమిటీ ఏర్పాటు చేయడానికి సర్క్యులర్ ద్వారా సమాచారం అందించి కమిటీ ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు నక్కలపల్లి గ్రామంలో బాల్యవివాహ నిరోధక మరియు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవింద్ రెడ్డి, హనుమంత ఎల్ కె. కేశవరెడ్డి, కె కేశవరెడ్డి, నారాయణరెడ్డి, జి చెన్నకేశవులు, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కత్తులు, రాళ్లతో దాడి..

### ముగ్గురికి తీవ్ర గాయాలు

గుత్తి, మేజర్ న్యూస్ : పాత కక్షలతో పథకం ప్రకారం కొందరు కత్తులు, రాళ్లతో దాడి చేసి హత్య చేసేందుకు యత్నించగా అడ్డుకోబోయిన వారిని సైతం దాడి చేసి గాయపరిచిన సంఘటన ఆదివారం రాత్రి గుత్తిలో పట్టణంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన మేరకు వివరాల పట్టణంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన యోగి, మనోజ్, ఆంజనేయులతో పాటు మరి కొంత మంది యువకులు ఒక పక్క ప్రణాళిక ప్రకారం దాడి చేసినట్లు బాధితులలో ఒకరైన గణేష్ తెలిపారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో పట్టణంలోని అన్నపూర్ణ హొటల్ సమీపం వద్ద మాట్లాడుతుండగా కత్తులతో నాపై దాడి చేసేందుకు యత్నించారని అదే సమయంలో నాతో పాటు అక్కడే ఉన్న ఆటో డ్రైవర్ ఆంజనేయులు ఊరఫ్ (అదుర్స్) రాము, టైలర్ దాదులు అడ్డుకోబోయారని దీంతో వారందరిపై దాడి చేశారన్నారు. అక్కడి నుండి వెళ్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉండగా మరలా అక్కడికి వచ్చి తమపై దాడి చేశారని ఈ దాడిలో ఆటో డ్రైవర్ ఆంజనేయులు ను కత్తితో పొడిచారని రామును రాళ్లతో కొట్టి తనపై కత్తితో దాడి చేయగా చేతికి బలమైన గాయాలయ్యాయని అనంతరం వారు పారిపోగా మేము ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నామని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా గాయ పడ్డ వీరిని ప్రభుత్వ వైద్యాధికారులు ప్రథమ చికిత్స చేశారు. కడుపు భాగంలో బలమైన గాయం కావడంతో ఆంజనేయులు ను, రాము ను మెరుగైన చికిత్సకై అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై గుత్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన పై విచారణ చేసిన పోలీసులు కొందరు నిందితులను అదుపులోకి తీసుకుని వారు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..

### ఆలూరు సాంబ శివారెడ్డి



యల్లనూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండలం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వెంగప్ప, లక్ష్మీనారాయణ రైతులు చేతికొచ్చిన పంట అకాల వర్షానికి నెలపాలవడంతో మనస్తాపంనకు గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రైతులను ప్రభుత్వం ఆదుకుందని తెలియజేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతులు లక్షలు పెట్టుబడితో 20 ఎకరాల్లో పంట వేస్తే అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటు : టిడిపి నాయకులు



కదిరి టౌన్, మేజర్న్యూస్ : గాండ్లపెంట మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి భర్త గోపాల్నాయక్, మరిది రవినాయక్లు ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి కనిపించడం లేదని కదిరి రూరల్ సీఐకు ఫిర్యాదు చేశారని, ఆ పిర్యాదుపై విచారణ జరిపి వైసీపీ నాయకులను స్టేషన్కు తీసుకొచ్చి మీపై అభియోగాలు వచ్చాయిని పోలీసులు పేర్కొంటే ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సిగ్గు చేటని తెదేపా మైనార్టీనాయకులు విమర్శించారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్బీ నందు విలేకరుల సమావేశంలో తెదేపా మైనార్టీ నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, పట్టణ అద్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మహిళా నాయకురాలు పర్వీన్భాను, కౌన్సిలర్లు ఆల్ఫాముస్తఫా, మహబూబ్బాషా, నాయకులు కటిక ఖాదర్బాషా, హైదర్వలీ, సల్మాన్ఖాన్, అక్రం, హాజీ అన్సర్బాషా మాట్లాడారు. వైసీపీ నాయకులుగా ఉంటున్న మీరు మీ జీవితం ఏ స్థాయి నుంచి ప్రారంభమైందో అందరికీ తెలుసుని, మీకు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి క్రిస్టియన్ ఆస్తులను అమ్ముకొన్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇచ్చారన్నారు. మీ పార్టీకి చెందిన వారే ఎంపీటీసీ సభ్యురాలును కిడ్నాప్ చేశారని మీ పార్టీ వారే ఫిర్యాదు చేస్తే ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ముస్లిం మైనార్టీ అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడేది మాఎమ్మెల్యే అన్నారు. మా ఎమ్మెల్యే ఏ తప్పు చేయలేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని, మా ఎమ్మెల్యే తెల్లకాగితంలా బయటకు వచ్చారని, పదేపదే మా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం నీతిమాలిన చర్య అని మండి పడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం తగదని, చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు.

## ఇసుక తరలిస్తే ఈ పంటలు ప్రశ్నార్థకమేనా ?

▸▸ మొదటి పేజీ తరువాయి

సుమారు వంద పైగా ఫిల్టర్ బోర్స్ ఉన్నట్లు రైతు తెలిపారు. ప్రస్తుతం రైతులు అరటి వరి మొక్క జొన్న టమోట మొదలగు పంటలు సాగుచేస్తున్నారు. ఈ పంటలు ప్రస్తుతం గింజదశలో వున్నాయి. ఈసాగుకు ప్రదానంగా నీరు అందేది చిత్రావతి నది లో వేసిన ఉట బావులు ఫిల్టర్ బోర్స్ ప్రదానం. ఐతే కరోనా సమయం కురిసిన వర్షాలు వల్ల బుదిలి వద్ద నదిపై ఉన్న బిడ్జి కొట్టుకొని పోవడం జరిగింది. ప్రజలకు వాహనాలకు రాకపోకలు సాగించాచాడానికి ఇబ్బంది గా ఉండడంతో నది పై తాత్కాలిక గా రాకపోకలు సాగించడానికి ఏర్పాటు చేసారు. ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరించాలనిగా ప్రభుత్వం సుమారు 8 కోట్ల రూపాయలు తో నది పై బిడ్జి నిర్మాణానికి అనుమతించడం జరిగింది. వైకాపా ప్రభుత్వం ఓడిపోవడం కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో మరోమారు టెండర్లు పిలవడం జరిగింది. టెండర్ దక్కించుకున్న వారు పనులు కూడా పూర్తి చేయడానికి పనులు ప్రారంభిచారు. బిడ్జి నిర్మాణానికి అవసరం ఐనా ఇసుకను చిత్రావతి నది పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తుండగా సాగుచేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇసుకను ఇంత పెద్ద ఎత్తున తరలిస్తే నీటి లభ్యత తగ్గిపోతుందని పంటలు గింజ దశ లో ఉన్నందున నీరు అందకా పంటలు రావని దాని వల్ల రైతులు నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తరలింపు ప్రక్రియ ఫిటర్ బోర్స్ వద్దే జరుగుతా ఉందని తద్వారా నీరు అడుగంటుతున్నాయని వాపోతున్నారు. అధికారులు రైతుల పరిస్థితి దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నూతన రథం నిర్మాణానికి తోపుదుర్తి బ్రదర్స్ 1,25,216 రూపాయలు విరాళం...



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు తోపుదర్తి బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులు, క్రీస్తుశేషులు స్వర్గీయ తోపుదుర్తి నారాయణమ్మ, భర్త తోపుదుర్తి అక్కలప్ప, వీరి కుమారులైన తోపుదుర్తి శంకరప్ప, తోపుదుర్తి రామచంద్రప్ప వీరి కుటుంబ సభ్యులు సోమవారం నూతన రథం నిర్వాహకులకు 75 వేల 516 రూపాయలు రథం నిర్మాణము కొరకు విరాళం అందజేశారు, గత కొద్దిరోజుల ముందుగా ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మి, భర్త తోపుదుర్తి రామాంజనేయులు 50వేల 116 రూపాయలు విరాళం అందజేశారు, ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతులను ఆలయ అర్చకుడు మహేష్ స్వామి కార్యనిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతలను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో నూతన రథం కార్యనిర్వాహకులు కుమ్మర ఓబలప్ప, అంకె సంగప్ప, ఎడమల ఈశ్వరయ్య, కుమ్మర వెంకట రాముడు, మల్లికార్జున, చిన్న వీరప్ప, దాసరి శ్రీరాములు, అంకె రమేష్, హొటల్ రాము తదితర భక్తాదులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు.

# అక్రమార్కులకు శిక్ష తప్పదు

▸▸ మొదటి పేజీ తరువాయి

వైసీపీ చీటీ చిరిగిపోయిందని, కాంగ్రెస్ వైపు జగన్ చూస్తున్నారని తెలిపారు. పట్టణంలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ కు మంత్రి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. జగన్ హయాంలో జరిగిన అక్రమాలు, స్కామ్ లు ఒక్కొక్కటిగా వస్తున్నాయనన్నారు. అక్రమాలకు పాల్పడిన వారందరూ చట్టపరంగా శిక్షకు గురికాతప్పదన్నారు. జిల్లాలోనూ భూ కబ్జాలు, స్కామ్ లు జరిగాయని, వాటిని వెలికితీసే పనిలో ప్రభుత్వం ఉందని అన్నారు. తప్పులు చేయకుంటే భయమెందుకని, అక్రమార్కులకు పాల్పడిన వారే భయపడతారని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన క్రషర్ లో తానే దొంగతనం చేసినట్లు తప్పుడు కేసు పెట్టిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో అక్రమాలకు, స్కామ్ లకు పాల్పడేవారిపైనే చట్టపరంగా దర్యాప్తు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారన్నారని తెలిపారు.

### ఆడుదాం ఆంధ్రాలో భారీ అక్రమాలు

గత జగన్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రాలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని మంత్రి సవిత ఆరోపించారు. కొద్ది రోజులుగా ఆడుదాం ఆంధ్రాలో చోటు చేసుకున్న అవకతవకలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని మంత్రి తెలిపారు.

### కాంగ్రెస్ గేటు వైపు జగన్ చూపు

రాష్ట్రంలో వైసీపీ చీటీని ప్రజలు చింపేశారని, ఇదే విషయం జగన్ కు కూడా తెలుసని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. బెంగుళూరులో ఉంటూ వారానికి రెండ్రోజులు వచ్చి, హడావుడి చేసి వెళ్లిపోతున్నారన్నారు. తన పార్టీ క్లోజ్ అయిపోయిందన్న విషయం జగన్ అర్థమైందని, కాంగ్రెస్ లోకి పోవడానికి ఆ పార్టీ గేటు వైపు ఆశగా చూస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

### రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం

పెనుకొండలో మూడు జిమ్ లు ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుమతిచ్చారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమి చేసినట్లు తెలిపారు. ఆరోగ్యకర సమాజంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబునాయుడు నమ్మకమన్నారు. అందుకే రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో రాష్ట్రం తరఫున క్రీడాకారులు రాణించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇటీవల ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ ఇందుకు ఉదాహరణ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగానూ జిల్లాలో స్పోర్ట్స్ మీట్ లు నిర్వహించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



ఆ వాహనాలకు రావలసిన అద్దె బిల్లుల వివరాలు..

## ఆ కార్ల అద్దెలు చెల్లించండి... మహా ప్రభో!?

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే ఈ వాహనాలను కూడా ఆ ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బాగా తిరిగేకి వాడేశారు. అయితే ప్రస్తుతం ఆ బిల్లు చెల్లింపుల్లో జరుగుతున్న తాస్సారం ఆ రెండు ముఖ్య శాఖలకు అపకీర్తిని తెచ్చిపెడుతోందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ బిల్లు అమలుకు నోచుకోక డిటిసి వద్దనుండి కలెక్టరేట్‌కు చేరుకుందని తెలిసింది. అయితే కలెక్టర్ కార్యాలయం వారు మాకు సంబంధం లేదు, పోలీస్ శాఖ వారు ఈ బిల్లు చెల్లించుకోవాల్సి వస్తుందని చెబుతున్నారని వాహన బాధితులు ఆవేదన చెందుతున్నారు. తమ సమస్య పరిష్కారం కోసం ఎవరి వద్దకు వెళ్ళాలో అర్థం కాక ఆ కారు అద్దె యజమానులు ప్రస్తుతం తలలు పట్టుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికైనా ఆపద కాలంలో అండగా నిలిచిన ఆ అద్దె వాహన యాజమానులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ చూపి సంయుక్తంగా నిర్ణయం తీసుకుని ఆదుకుంటారని బాధితులు ఆశిస్తున్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం ను టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుండి ఇటీవల టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నమోదు చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను పోలింగ్ బూత్ ల వారీగా ఆయా ఇన్చార్జిలకు పంపిణీ చేశారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు(కే ఎస్ ఎస్) ఎంపిక ప్రక్రియ త్వరగతిన పూర్తి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ చౌదరి, మాజీ జెడ్పీటీసీ గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా,నిమ్మల శ్రీధర్,పచ్చ అశోక్, ఎస్ వి నారాయణ, అనుమోలు హరి, రుషబదేవుడు, బొబ్బిలి రామ్మోహన్, కిషోర్ రాయల్, నరసింహులు, చాంద్ బాషా, లక్ష్మి నరసింహులు, శంకరప్ప, చలపతి, నాగరాజు, గాజుల వేణుగోపాల్, నరేంద్ర రాయల్, గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సజావుగా పదవ తరగతి గణితం పరీక్ష



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సోమవారం జరిగిన గణిత శాస్త్రం పరీక్షకు 13మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెండు పరీక్ష కేంద్రాలలో 438 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 425 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 13 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు. సోమవారం ఎంఈఓ హరికృష్ణ ఆధ్వర్యంలో ఫ్లేయింగ్ స్క్వాడ్ బెలుగుప్ప పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

### 30న శ్రీ నెట్టికంటి సన్నిధిలో ఉగాది ఉత్సవాలు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ అధికారులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 30న ఉగాది ఉత్సవాలు మరియు రథోత్సవం సందర్భంగా స్థానిక గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులును ఆలయ ఈఓ కే వాణి, అనువంశిక ధర్మకర్త కె. సుగుణమ్మ, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు కలిసి ఆహ్వాన పత్రికను ఇవ్వడం జరిగింది.

## మండలంలో పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు : ఎంఈఓ



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నరసింహారాజు తెలియజేశారు. పరీక్షలకు 579 విద్యార్థులు హాజరయ్యారు.ఇద్దరు విద్యార్థులు గైర్హాజర య్యారు. పరీక్షా కేంద్రాలను శింగనమల మండల ఎంఈఓ అధికారులులు ఇద్దరు తనిఖీ చేసి విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేయించినట్లు తెలియజేశారు. ఎంఈఓ నరసింహారాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 293 మంది విద్యార్థులలో 292 మంది హాజరయ్యారని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 150 మందిలో 148 మంది విద్యార్థులు హాజరయ్యారని,కేజీబీవీ పాఠశాలలో 140 మంది విద్యార్థులలో 139 మంది హాజరైనట్లు తెలియజేశారు.నలుగురు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో గట్టి బందో బస్తు ఎర్పాటు చేసినట్లు తెలియజేశారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

### మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు అవసరానికి మించి ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గిపోతుందని, అంతేకాకుండా లభ్య నత్రజని, భాస్వరం, పొటాష్ శాతం 6:3:1గా ఉందని, సాధారణంగా 4:2:1 మాత్రమే ఉండాలని, కావున రైతులు భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని ఏవో శుభకర్ తెలిపారు. సోమవారం స్థానిక ఉద్యాన శాఖ కార్యాలయంలో ఏవో శుభకర్ రైతులకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పోర్టల్ పని చేస్తోందని, ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని గుర్తు చేశారు. ప్రభుత్వం మద్దతు ధరకు ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పప్పుశనగ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పప్పు సెనగ అమ్మాలనుకున్న రైతులు రైతు సేవా కేంద్రాల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, పట్టు సహాయకురాలు లక్ష్మీదేవి, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 28న భోగేశ్వర, చెన్నకేశవస్వాముల హుండీ డబ్బులు లెక్కింపు

**పామిడి. మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన భోగేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి దేవస్థానం నందు శుక్రవారం స్వాముల వారి హుండీ లోని డబ్బులను లెక్కింపబడునని దేవాలయాల కార్య నిర్వహణాధికారి ఏ. కృష్ణయ్య ప్రధాన అర్చకులు రామస్వామి చంద్రస్వామి సంయుక్తంగా సోమవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమైన భక్తులందరూ పాల్గొనవలసిందిగా కోరారు. హుండీ లెక్కింపునకు వచ్చు భక్తులు పంచ మరొక కండువా ధరించి పాల్గొనవచ్చునని వారు తెలిపారు ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు అర్చకులు మరియు భక్తులు గ్రామ పెద్దలు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో హుండీ తెరిచి లెక్కించుటకు నిర్ణయించడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి ఏ కిష్టయ్య ప్రధాన అర్చకులు రామేశ్వరస్వామి, జయచంద్రసస్వామి, అనిల్ కుమార్ స్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి - డా హర్షవర్ధన్




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అని మెడికల్ డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఆస్పత్రి సిబ్బందిచే క్షయ వ్యాధి నిర్మూలన చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని క్షయా, టీబీ లాంటి వ్యాధులు భయంకరము కాదని వాటిని నివారించవచ్చునని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లోనూ పల్లెలోను ప్రజలకు అవగాహన కల్పించాలని క్షయ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. టీబీ క్షయ వ్యాధిని అంతం చేద్దాం నిర్మూలిద్దాం అని హర్షవర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మెడికల్ హర్షవర్ధన్ సిస్టర్స్ సిద్ధేశ్వరి, మరియు ఆశ వర్కర్స్, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఆకుల బాబు



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలం ముగే తిమ్మంపల్లి నార్పల గ్రామానికి చెందిన వెలుగు నరసింహా యాదవ్ పొలంలో ఈదురుగా లులు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంట పొలాలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకులవిజయ్ కుమార్ బాబు,రంగాపురం సర్పంచ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం గ్రామాలలో దెబ్బతిన్న మొక్కజొన్న, అరటి పంటలను ఆకుల బాబు పరిశీలించాము. ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకువెళ్లి నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తుమన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు.




# ట్రింగ్.. ట్రింగ్...

## విద్యాసంస్థల ఫోన్ కాల్స్‌తో గుండెలు గుబేల్...

**ఫీజులు తక్షణమే చెల్లించాలని వేధింపులు...**

**ఒకటవ తరగతి పిల్లాడికి కూడా హాల్ టికెట్ ఇవ్వరంట..**

**చోద్యం చూస్తున్న అనంత విద్యాశాఖ అధికారులు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**
ట్రింగ్.. ట్రింగ్... విద్యాసంస్థల నుండి వచ్చిన ఫోన్ రింగ్ అయితే చాలు తల్లిదండ్రుల గుండెలు గుబేల్ అంటున్నాయి. ఔను.. విద్యా సంవత్సరం ముగింపునకు వచ్చే కొద్ది ఫీజుల వేధింపులు తారస్థాయికి చేరుతున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ అన్న వ్యత్యాసం లేకుండా అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇదే వేధింపు ధోరణిని కొనసాగిస్తున్నాయి. ఫీజు మొత్తం క్లియర్ చేయకపోతే ఒకటవ తరగతి పిల్లాడికి కూడా హాల్ టికెట్ ఇవ్వమని తెగేసి చెబుతున్నాయి. మరి ముఖ్యంగా నారాయణ, ప్రతిభ, ట్రెల్లిస్, ఎస్సార్, లోటస్, కేశవరెడ్డి, భాష్యం వంటి విద్యాసంస్థలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరింత వేధింపులకు గురి చేస్తున్నాయని వాపోతున్నారు. ఫీజు చెల్లించని పక్షంలో అందరి ముందు లేవమనడం, తరగతి బయట నిలబెట్టడం వంటి సంఘటనలు నిత్యం చోటుచేసుకుంటున్న చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారుల ఉదాసీనతతో ఆయా విద్యాసంస్థలు ఫీజుల వేధింపులలో పోటీ పడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఫీజుల వేధింపులకు చెక్ పెట్టకపోతే తల్లిదండ్రుల కన్నీటి వెతకు వీరే ప్రధాన కారుకులవుతారు అనడంలో సందేహమే లేదు.

### విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా నిలుస్తాం..

**విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్..**



ఫీజులు చెల్లించని పక్షంలో విద్యార్థులను యానువల్ పరీక్షలకు హాజరు కానివ్వ మని బెదిరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఎనలేని ప్రేమను పెంచుకుం టున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల పక్షాన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య అండగా నిలుస్తుంది. ఏ ఒక్క విద్యార్థిని పరీక్షకు హాజరు కానివ్వకపోయినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సురేష్ హెచ్చరించారు.

### ఫీజుల వేధింపులు ఆపకపోతే ప్రత్యక్ష ఆందోళనలు.. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్..



ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో తక్షణమే ఫీజుల వేధింపులు ఆపాలి. వార్షిక పరీక్షలను బూచిగా చూపి వేధింపులకు గురి చేస్తే విద్యార్థులు వారి తల్లిదండ్రుల పక్షాన ఎస్ఎఫ్ఐ పోరాడుతుంది. విద్యాశాఖ అధికారులు స్పందించని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని పరమేష్ హెచ్చరించారు.

### విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడాలి..

**జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు..**



వార్షిక పరీక్షలకు హాజరు కానివ్వమని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఫీజుల వేధింపులకు గురిచేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. మామూళ్ల మత్తులో మొద్దు నిద్ర విడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని సిద్దు హెచ్చరించారు.

### విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో చెలరేగిపోతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు..

**పిఎన్ఐ రాష్ట్ర నాయకులు వినోద్..**



మామూళ్లకు అలవాటు పడిన అనంతపురం విద్యా శాఖ అధికారులు అన్నీ తెలిసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల వేధింపులలో చెలరేగిపోతున్నాయి. విద్యార్థులను తల్లిదండ్రులను ఫీజుల కోసం వేధిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని పక్షంలో ఐక్య విద్యార్థి పోరాటాలు చేస్తామని వినోద్ హెచ్చరించారు.



## బుదగవి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**వడదెబ్బ పట్ల వ్యవసాయ, ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలి**

**వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని, వ్యవసాయ, ఉపాధి కూలీలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పివి అనికేత్ తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూదగవి గ్రామంలో డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన బెస్త రామాంజనేయులు ఉన్నపలంగా మృతి చెందడంతో డాక్టర్ పివి అనికేత్ ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. వడదెబ్బ సంబంధించి లక్షణాలు ఎవరికైనా ఉన్నాయా అన్న కోణంలో గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించారు. గ్రామంలో మసీదు కట్ట వద్ద గ్రామస్తులకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో గ్రామస్తులు వడదెబ్బ పట్ల అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యవసాయ, ఉపాధి కూలీలు తమ పనులను ఉదయమే పూర్తి చేసుకోవాలని గుర్తు చేశారు. తప్పని సరి పరిస్థితుల్లో ఎండకు వెళ్లాల్సి వస్తే తగినంత నీరు ప్రతి గంటకు తాగుతూ ఉండాలని, అదేవిధంగా తల పైన తెల్లటి వస్త్రాన్ని లేదా రుమాలు వేసుకోవడం అలవాటుగా చేసుకోవాలని చెప్పారు. దీంతో ఎండ వేడిమి తలపై పడకుండా కొంత ఉపశమనంగా ఉంటుందన్నారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉచితంగా లభిస్తాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తయారు చేసే విధానాన్ని వివరించారు. ఉచిత వైద్య శిబిరానికి 40 మంది హాజరై సాధారణ జబ్బులకు చికిత్స తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, హెల్త్ సూపర్వైజర్ చౌడప్ప, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, లాల్ బి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గం పట్టణాభివృద్ధికి కలిసి పనిచేద్దాం

**గార్బేజ్ రిక్షాల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ**




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అందరం కలిసి కట్టుగా పని చేసి పురాతనమైన రాయదుర్గం మున్సిపాల్టీ అభివృద్ధికి పాటుపడదామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. కొత్తగా కొనుగోలు చేసిన మరియు పాతవాటిని మరమ్మత్తులు చేయించిన మూడు చక్రాల గార్బేజ్ రిక్షాలు, డస్ట్ బిన్లను సోమవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్పతో కలిసి ఆయన పారిశుద్య కార్మీకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమపై అత్యంత విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల పట్ల కృతజ్ఞతా భావంతో ఉంటామని తెలిపారు. వెనుక బడిన రాయదుర్గం పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. నిధుల కొరత వెంటాడుతున్నా అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, అదనపు నిధుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామానికి వచ్చిన సమయంలో రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయాలని కోరగా ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా ఏటా కొంత చొప్పున ఇస్తానని, ప్రణాళికా బద్ధంగా ఖర్చు పెట్టాలని తెలిపారన్నారు. పట్టణంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఎక్కువ పనులు చేసేందుకు వీలుగా అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతానికి ఈ ఏడాది రూ.3 కోట్ల నిధులు మంజూరు చేశారని, ఏడాది ఆఖరులో మరికొంత నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఈ ఐదేళ్లలో దశల వారిగా పట్టణాభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ అభివృద్ధి యజ్ఞంలో పార్టీలతో సంబంధం లేకుండా ఎవరి వంతుగా వారు సహకారం అందించాలని కోరారు. అలాగే శాంతి భద్రతల విషయం లో రాజీ పడేది లేదని, ఎవరి వైపు న్యాయం ఉంటే ఆవైపు పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఒకరి విషయంలో మరొకరు జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, టీడీపీ నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గవి మఠం హుండీ ఆదాయం రూ.1.78 లక్షలు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గవి మఠం హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించినట్లు గవి మఠం సహాయ కమిషనర్, మేనేజర్ కె. రాణి తెలిపారు. గవి మఠ స్థిత శ్రీ శ్రీ శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించిన నగదును లెక్కించినట్లు సహాయ కమిషనర్ తెలిపారు. దాదాపు ఏడాది పాటు భక్తులు ముడుపులుగా హుండీల్లో వేసిన మొత్తాలను మధ్యాహ్నం వరకు లెక్కించినట్లు తెలిపారు. ఉండ బండ వీరభద్ర స్వామి దేవాలయ కార్యనిర్వాణాధికారి విజయ్ కుమార్ పర్యవేక్షణలో భక్తులు హుండీల్లో వేసిన కానుకలను లెక్కించగా లెక్కింపుల్లో గవి మఠానికి రూ.1లక్ష78వేల175 లు ఆదాయం, 50గ్రాముల వెండి సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ, భక్తాదులు పాల్గొన్నారు.

# అర్జీలకు సత్వరమే న్యాయం చేయండి : ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో ప్రజలు 63 పిటీషన్లు అందజేశారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన డియంహెచ్ఓ




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రపంచ క్షయ వ్యాధి దినోస్తావం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి సప్తగిరి కూడలి వరకు జరిగిన ర్యాలీ ని అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంవత్సరము టి.బి. దినోత్సవం యొక్క అంశం "అవును టి.బి.ని అంతం చేయగలం అంకితం, పెట్టుబడి, అందించు సేవలతో " నినాదము తో ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం ఈర్యాలీ సప్తగిరి కూడలి నందు మానవహారంగ ఏర్పడి టీబీ ప్రతిజ్ఞచేయడం జరిగింది .ఈ కార్యక్రమములో జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ,జిల్లా వైద్య పర్యవేక్షణ అధికారులు మరియు ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీకృష్ణ ,సభ్యులు డాక్టర్ శ్రీనాథ్ ,డాక్టర్ అభిషేక్ రెడ్డి డాక్టర్ రవి శ్రీనివాస్ ,ప్రైవేట్ ప్రాక్టీస్నర్ డాక్టర్ సుధీంద్ర , అప్నా జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజనీ కుమార్ కోడే ,ఆరోగ్య బోధన అధికారులు సత్యనారాయణ , గంగాధర్ , పి యం ఓ నాగన్న, వివిధ స్వచ్ఛంద సంస్థలు ,అనంత పాజిటివ్ నెట్వర్క్, రిడ్జ్ వారు, విహాన్ వారు,జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది ,డాప్కు సిబ్బంది క్షయ వ్యాధి నివారణ ఉద్యోగులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. 10 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు 1000 రూపాయల విలువగల పౌష్టిక ఆహారము ను ప్రధానం చెయ్యడం జరిగినది. ప్రపంచ టీ బి దినోస్థావం సందర్భంగా జిల్లాయందు ఈ సంవత్సర కాలం లో టి. బి. వ్యాధి నివారణ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి, వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మరియు టి. బి. ముక్త్ భారత కార్యక్రమం లో ఎంపికైన 10 పంచాయతీలకు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు అవార్డ్స్ ప్రధానం చేయడం జరిగినది.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సంగమేష్ సర్కిల్ శ్రీరామ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ వారి ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్, కృష్ణమోహన్ లు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ప్రారంభించారు. పాదాచారులకు మజ్జిగ మంచినీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ... వేసవి కాలంలో ఎండ వేడిమిని తాళలేక ఉండే పాదాచారులకు చల్లటి మజ్జిగ, మంచి నీటిని అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు రామ్మోహన్, కృష్ణ మోహన్ లను భవాని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తాతయ్య రాయల్, నగర ప్రధాన కార్యదర్శి కమటం వెంకటనారాయణ, ఇమామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష విధుల నుంచి ఇన్విజిలేటర్ల తొలగింపు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఎ. బి. సెంటర్, ఓపెన్ స్కూల్ సెంటర్లలో పదవ తరగతి పరీక్ష విధులు నిర్వహిస్తున్నఇన్విజిలేటర్లు, చీఫ్ సూపర్డెంట్ , డిపార్ట్మెంట్ అధికారుల ను పరీక్షా నిధుల నుండి తొలగించి కొత్తవారికి నియమించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈవో తెలిపారు. సోమవారం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణిత పరీక్ష నిర్వహించగా, పరిశీలకులు సుబ్బారావు కదిరిలోని సెంటర్లను సందర్శించారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహిస్తున్న రుద్రమ రెడ్డి, డి. కిష్టప్ప విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు, ముదిగుబ్బ లో ఓ సెంటర్లోని పరీక్ష రాసే గదిలో ఓ విద్యార్థిని డిబార్ అయినందుకు విధుల నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి వారిని సస్పెండ్ చేశారు. తొలగించిన వారి స్థానంలో కొత్తవారిని నియమించినట్లు ఎంఈఓ తెలిపారు.

# అధైర్య పడకండి,రైతులకు అండగా ఉంటాం : మంత్రి

## – అరటి పంటలను ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, జేసీ శివ్ నారాయణ్ శర్మతో కలిసి పరిశీలించిన మంత్రి ఎస్.సవిత



యల్లనూరు,మేజర్ న్యూస్ : అధైర్య పడకండి,రైతులకు అండగా ఉంటామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత రైతులకు భరోసా ఇచ్చారు.సోమవారం యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు క్రిష్ణంనాయుడు పొలంలో, నీర్జాంపల్లి గ్రామ పరిధిలో రైతు జిక్కా శంకర్ పొలంలో అకాల వర్షానికి నెలకొరిగిన అరటి పంటలను సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన విషయం అని, ప్రకృతి విపత్తుకు అందరూ చింతిస్తున్నామన్నారు. వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు పంట నష్టం అంచనాలలో ఉన్నారని, రెండు జిల్లాల్లో యల్లనూరు, యాడికి, పెదపప్పురు, పుట్లూరు, లింగాల, జమ్మలమడుగు మండలాల్లో సుమారుగా 1,547 హెక్టార్లు పంట నష్ట పోయిందన్నారు. అదేవిధంగా 1,240 మంది రైతులు సుమారుగా 60 కోట్ల రూపాయల వరకు నష్టపోవడం జరిగిందని ఇప్పటివరకు అంచనా ఉందనిన్నారు. దయచేసి రైతులు ఆత్మహత్యలు చేసుకోరాదని, ప్రభుత్వం మీ వెంట ఉంటుందని, ఇది రైతుల ప్రభుత్వం అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కడప జిల్లా కలెక్టర్ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో అధికారులతో పంట నష్టాలను పరిశీలించడం జరుగుతోందన్నారు. తాము రైతుల వెంట ఉంటామని, వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ మాట్లాడుతూ శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల యల్లనూరు, పుట్లూరు మండలాల్లో అరటి పంటలు నాశనమయ్యాయని, రెండు మూడు రోజుల్లో చేతికి వచ్చే పంట నాశనం కావడం చాలా బాధాకరమన్నారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు సబ్సిడీతో పాటు ఖచ్చితంగా నష్ట పరిహారం అందించేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ అకాల వర్షానికి నెలకొరిగిన పంటల నష్టాలను అంచనా వేయడానికి రెవెన్యూ, ఉద్యాన అధికారులతో జాయింట్ టీంను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, కడప జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, పులివెందుల ఆర్డీఓ చెన్నయ్య, ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, తహసీల్దార్ రాజ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, స్థానిక నాయకులు, ఆయా శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ నేర సమీక్షా సమావేశం

## – డిప్యూటీ కమినర్ నాగమద్దయ్య



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురము జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అనంతపురం పి నాగమద్దయ్య అధ్యక్షతన అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు, సత్య సాయి జిల్లా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు తో నేర సమీక్ష సమావేశం జరిగింది.సోమవారము ఈ సమావేశంలో భాగంగా నవోదయ%శీ% 2.0 లో భాగంగా ఎ,బి,సి గ్రామాలను రివ్యూ చేయడం, నాటు సారా తయారీదారులపై నిఘా పెంచి తయారీదారులు అమ్మకం దారులపై కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు పాత నేరస్తులను గుర్తించి మరియు అనుమానితులను కూడా బైండోవర్ చేయాలని ఆదేశించడం అయినది. అదేవిధంగా నాటు సారా తయారీకి కావలసిన బెల్లం అమ్మకం దారులను రవాణా దారులను బైండోవర్ చేయడం మరియు నవోదయం 2.0 లో భాగంగా నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆదేశించడం అయినది. మరియు ఇతర రాష్ట్రాల మద్యం చొరబడకుండా అరికట్టాలని సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచాలని శిస్తు కట్టని మద్యం అమ్మకం దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది. జిసిఆర్ కేసులను, పెండింగ్ కేసులను త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసి చార్జ్ షీట్ ఫైల్ చేయడం, అదేవిధంగా మద్యం షాపులలో నిబంధనల ప్రకారం అమ్మకాలు జరపాలని ఇన్స్పెక్షన్స్ చేయాలని, ఏం ఆర్ పి ధరలకే అమ్మకాలు జరపాలని కల్లు దుకాణాలలో కల్తీ జరగాకుండా నమూనాలు సేకరించాలని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు, పుట్టపర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగరాజు , జిల్లాకు సంబంధించిన ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# రేషన్ ఈకేవైసీ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



అమరాపురం మేజర్ న్యూస్: విజయవాడలో ఉంటున్న అమరాపురం మండలానికి చెందిన ప్రజలు,విద్యార్థులు రేషన్ ఈ కేవైసీ చేయించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరాపురం మండలానికి చెందిన ప్రజలు, విద్యార్థులు స్థానికంగా రేషన్ కార్డులో ఉండి ఇప్పటివరకు ఈ కేవైసీ చేయించుకొని వారు తప్పనిసరి ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన సూచించారు. విజయవాడ లోని మైత్రి క్యాంపస్ శ్రీ చైతన్య కాలేజ్ వద్ద మడకశిరకు చెందిన రేషన్ డీలర్ చంద్ర శేఖర్ మంగళవారం అందుబాటులో ఉంటారని, ఆయన వద్ద ప్రజలు, విద్యార్థులు ఈ కేవైసీ చేయించుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు., ఇతర సలహాలకై రేషన్ డీలర్ చంద్రశేఖర్ 7673941614ను సంప్రదించాలని తహసిల్దార్ లక్ష్మీనరసింహం ప్రజలకు సూచించారు.

# పశు బీమాను సద్వినియోగం చేసుకోండి : ఏడి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పశు వుల్లో ప్రమాదవశాత్తు కానీ వ్యాధి బారిన కానీ పడి మరణిస్తే అట్టి రైతులకు ఆర్థికపరమైన నష్టం కలగ కూడదు అనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం పశు బీమా పథకాన్ని ప్రవేశ పెట్టిందని పశువైద్య శాఖ ఏడి రత్నకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం లో రూ.30,000 నుండి రూ. ఒక లక్ష వరకు బీమా చేయబడుతుందని,. ఐతే రైతు బీమా కొరకు చెల్లించ వలసిన ప్రీమియం లో 50% సబ్సిడీ అనగా ప్రభుత్వం భరిస్తుందన్నారు. మండలం లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని. బీమా చేయించుకోవాలి అనుకున్న రైతులు బుక్కరాయ సముద్రం పశు వైద్యశాలలో కానీ కొర్రపాడు పశువైద్య శాల లో కానీ లేదా రైతు సేవ కేంద్రాల్లోని పశు వైద్య సహాయకులు ను కానీ సంప్రదించ వచ్చునని తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం లో ఈ నెల 1 వ తేదీనుండి 29 వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు అన్ని గ్రామాల్లో మా సిబ్బంది వెళ్లి వేయించుకోవచ్చు అని తెలిపారు. రైతులు అందరూ సహకరించి వారి వారి పశువుల్లో 100% పశువులకు టీకాలు వేయించాలని ఏడి కోరారు.

## క్షయవ్యాధి నిర్మూలను ప్రతి ఒక్కరు సహకరించాలి



ధర్మవరం మేజర్ న్యూస్: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిప్యూటి డీఎంఅండ్ హెచ్ఓ సెల్వియా సాల్మాన్, ఆస్పత్రి సూపరింటెండెంట్ మాదవి పేర్కొన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులు వైద్యసిబ్బందిప్రభుత్వాస్పత్రి నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టీబీ జబ్బు మైక్రో బ్యాక్టీరియాలు అనే క్రిమిద్వారా సంక్రమించి నోటి తుంపర్లు, గాలి ద్వారా వ్యాపిస్తుందన్నారు.రెండు వారాలు మించి తీవ్రమైన దగ్గు, ఆయాసం, బరుగు తగ్గడం, ఆకలి మందగించడం తదితర లక్షణాలుంటే ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శినమల మెడికల్ ఆఫీసర్' పుష్పలత, శ్వేత, టీబీ యూనిట్ సూపర్వైజర్స్ కిష్టప్ప,రహమత్బాషా, ఎరికలప్ప, బాలాజీనాయక్, ఆశాకార్యకర్తలు, స్వచ్ఛందసంస్థ, నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టంపై ఉన్నతాధికారులకు నివేదిక

### - ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్

ధర్మవరం మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లాలోమార్చి నెల 22వ తారీఖు నాడు వీచిన వేగవంతమైన గాలులు మరియు అకాల వర్ష ప్రభావంతో జిల్లాలోని అరటి తోటలు నేలకొరిగి భారీ నష్టం సంభవించింది. దీనిపై జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు ఆయా మండలాల్లో పర్యటించి ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలను సోమవారం పరిశీలించారు. జిల్లాలో ముఖ్యంగా తాడిమర్రి మండలంలో దాడితోట గ్రామం మరియు ముదిగుబ్బ మండలంలో కొడవాండ్లపల్లి, కొండగట్టుపల్లి, మార్తాడు మొదలు గ్రామాల్లో ప్రాథమిక అంచనా మేరకు దాదాపుగా 108.5 హెక్టార్లలో 115 మంది రైతులకు చెందిన అరటి తోటలు నేల కొరిగినట్లు ఆ శాఖ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. అంచనా వేసి నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు పంట రాయితీ సహాయమే కాకుండా రాబోవు రోజుల్లో కొత్తగా పంటలు వేసుకోవడానికి కూడా ఉద్యాన శాఖ ద్వారా తోడ్పాటు అందజేయడం జరుగుతునారు.

## వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

### - ఉత్తమ ఆశా కార్యకర్తగా బహుమతి అందుకున్న మంజులా



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో సీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ రోహినాథ్ ,తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్లు,టిబి సూపర్ వైజర్లు ఉమా మహేశ్వరి,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంను నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.సాధారణ వ్యక్తులతో పాటు ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో హెచ్ఐవి, డయాబెటిక్, క్యాన్సర్ ఉన్న వారికి రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నందువల్ల త్వరగా క్షయ వ్యాధి సోకే ప్రమాదం వుందని తెలియజేశారు.ఎవరికైనా రెండు వారాలకి పైబడి జ్వరం, దగ్గు, ఆకలి తగ్గడం,బరువు తగ్గడం, గళ్ళలో రక్తం పడటం, లక్షణాలు ఉన్న వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదిస్తే ఉచితంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే ప్రత్యేక పర్యవేషణలో డాట్స్ ఆశ కార్యకర్త ద్వారా ఉచితంగా చికిత్స ఆరు నెలలు అందివ్వడం జరుగుతుందని తెలియజేశారు.క్షయ వ్యాధిని గుర్తించడంలో నూ,చికిత్స అందించడంలోనూ ఉత్తమ సేవా ప్రతిభ కనబరిచిన నాయనవారిపల్లి ఆశా కార్యకర్త మంజుల కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రోహినాథ్, శంకర్ నాయక్,చంద్రకళ, టిప్పు హుస్సేన్,టిబి సూపర్ వైజర్లు ఉమా మహేశ్వరి,నాగమ్మ, అశ్వర్థ నారాయణ, హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి.హీరేహాళ్‌కు రెగ్యులర్ తహసీల్దార్ ఎప్పుడొస్తారో..

### - ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విఫలం




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పలు రకాల సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి ప్రజలు రైతులు వెళ్లడం జరుగుతోంది. అయితే మండలంలో ఇంచార్జ్ తాసిల్దార్ గా ఉన్నప్పటికీ సకాలంలో రైతులు పెండింగ్ పనులు అలాగే ఉండాల్సి వస్తుందని ప్రజల ఆరోపిస్తున్నారు. హీరేహాళ్ మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ ప్రస్తుతానికి లేరు. అయితే బొమ్మనహాళ్ మండలానికి సంబంధించిన తాసిల్దార్ముని వేలు జనవరి నుంచి హీరేహాళ్ కు ఇన్చార్జి తాసిల్దార్ కొనసాగుతున్నారు. రెగ్యులర్ తాసిల్దారు ఉంటే మరింత సేవలు రైతులు అందించే ప్రయోజనం ఉంటుందంటూ ప్రజలు అనుకుంటున్నారు. ఇలా ఇన్చార్జిలని కొనసాగించడం పట్ల మండల ప్రజలు పనులు పెండింగ్ పనుల్లోకి నెట్టేయడం అంటూ పలువురు రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హీరేహాళ్ కు రెగ్యులర్ తాసిల్దారు వెయ్యాలని రైతులు కోరుకుంటున్నారు.

### 650-2 సర్వే నెంబరులో అవినీతి అక్రమాలపై...

## సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ

### - పట్టాల పంపిణీ అంతా అక్రమాలు నిజమే - పూర్తిస్థాయిలో విచారించాం - తహసీల్దార్





ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో పేదలకు ఇచ్చే పట్టాల పంపిణీలో ఎక్కడచూసిన అవినీతి అక్రమాలే కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నాయి. 650-2 సర్వేనెంబరులో ఏకంగా యూనియన్ మాటున ముగ్గురు వ్యక్తులే కుటుంబసభ్యుల పేరుతోపట్టాలుపొందడం పట్టణంలో తీవ్ర చర్చనీయంశంగా మారింది. తాజాగా 650-2 సర్వేనెంబర్ లో అర్హులకు పట్టాలు తగ్గకపోవడంతో బాధితులంతా ఏకమై సిపిఐ వాటి అనుబంధ శాఖ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన చేపట్టారు. ఈ నిరసన గాంధీ నగర్ నుంచి ప్రారంభమై ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలే సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, సిరికల్చర్ కార్యాలయం మీదుగా 650-2 సర్వేనెంబర్ స్థలాల వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీకి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింక చలపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, ఏఐటీయూ రమణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1 గంట సమయంలో వేలాది మందితో ఈ నిరసన జరిగింది. దీంతో స్పందించిన తాసిల్దార్ 650-2 సర్వేనెంబర్ ఒకటో నెంబర్ లో 2024 ఫిబ్రవరి నెలలో పట్టాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో ఈ పట్టాలన్నీ ఆ క్రమమని ప్రాథమికంగా తేల్చామన్నారు. ఇందులో 76 మందికి పట్టాలు ఇవ్వగా 15% మంది ఇందులో అర్హులుగా ఉన్నారని మిగిలిన వారందరూ అనఅర్హులే అన్నారు. వీటిపై నివేదిక తయారుచేసి కలెక్టర్ కు నివేదిస్తామన్నారు. ఈ నివేదిక రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ నిరసనను విరమించారు. అనంతరం సిపిఐ నాయకులు, జింక చలపతి మాట్లాడుతూ.... ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో విచారించి నిజమైన ప్లంబర్స్ కు న్యాయం జరిగేలా చూడాలని వారు అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు రమణ, సకల రాజా, శ్రీనివాసులు, చెన్నంపల్లి శీన, హరి, శ్రీధర్, నాగేంద్ర, ప్లంబర్స్ అసోసియేషన్ నాయకులు గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు, మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం చేసిన సీఐ బోయ శేఖర్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వేసవి తాపంలో చలివేంద్రంను ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సీఐ బోయ శేఖర్ తెలిపారు. గోరంట్ల పట్టణంలోని టౌన్ సర్వీస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ బోయ శేఖర్ ని పాల్గొని చలివేంద్రం ప్రారంభించారు. అలాగే ఐకమత్యంగా ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆటో వాళ్లందరూ తగిన జాగ్రత్తలు తీసుకుని ఆటోలు నడపాలని, ఎక్కువ లోడుతో వెళ్లకూడదని మరియు ఓవర్ స్పీడ్ తో ఆటోలు నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలియజేశారు. అలాగే మా తోటి ఆటో డ్రైవర్ కు కిడ్నీలు పాడై ఆరోగ్యం బాగోలేదని సీఐ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. అందుకు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చడం కోసమే అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 75 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు,యంవి సుబ్బయ్య, టి.ఆంజనేయ,బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబాబ్ సెంటర్ తనిఖీ ఫుడ్ ఇన్స్పెక్టర్



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో 5 స్టార్ కబాబ్ సెంటర్ నందు కుళ్ళిన మాంసంతో కూడిన కబాబ్ అమ్ముతున్నారని ఫిర్యాదు మేరకు సోమవారం శ్రీసత్య సాయి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామ చంద్రయ్య తనిఖీ చేశారు. మాంసంతో చేసిన కబాబ్ సీజ్ చేసి తగు పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించామన్నారు. ఈ సంద ర్భంగా ఆహార పదార్థాల పై కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## క్షయవ్యాధిని అంతం చేద్దాం

### ప్రపంచ క్షయ నివారణ దినోత్సవంలో వైద్యులు




రాయదుర్గం, మేజర్ న్యూస్: నివారణ చర్యల ద్వారా క్షయ వ్యాధిని అంతం చేద్దామని రాయదుర్గం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ మెర్సీ జ్ఞానసుధ, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమష్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఆసుపత్రి నుండి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో టీబీ ని అంతం చేద్దాం, టీబీ ఓడిపోతుంది, దేశం గెలుస్తుంది అనే నినాదాలు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం వారు మాట్లాడుతూ టీబీ వ్యాధి ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడటం వలన వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలియజేశారు. అలాగే నిక్షయ్ పోషణ యోజన పథకం ద్వారా పౌష్టికాహారం కోసం ఆరు నెలల పాటు నెలకు రూ. వెయ్యి చొప్పున ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. కా ఈ కార్యక్రమంలో టీబీ ట్రీట్ మెంట్ సూపర్వైజర్ శ్రీకాంత్ నాయక్, యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ యశ్వంత్ రాజ్, హెూమియో మెడికల్ ఆఫీసర్ నాగజ్యోతి, నర్సింగ్ సూపరింటిండెంట్ రమణమ్మ, ల్యాబ్ సూపర్వైజర్ సత్యనారాయణ, టెక్నీషియన్ సురేష్ బాబు, ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, అల్తాఫ్ హుస్సేన్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది మరియు ఏఎన్ఎంలు ప్రమీళ, విజయలక్ష్మి, తులసి, ఆశావర్కర్లు, మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనపై ర్యాలీ

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో కదిరి ఏరియా హాస్పిటల్ నుండి టవర్ క్లాక్ మున్సిపల్ ఆఫీస్ వరకు వైద్య సిబ్బంది ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం ఉంటే కచ్చితంగా దగ్గర ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గళ్ళ పరీక్ష, ఎక్స్రే లు తీయించుకుని వ్యాధి నిర్ధారణమైనట్లయితే మందులు సక్రమంగా ఆరు నెలలు వాడాలని సూచించారు. ఈ మందులు పరీక్షలు అన్నీ ఉచితంగా చేయబడ తాయని తెలియజేశారు. అంతే కాకుండా టీబి సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ టీబీ పేషెంట్ పౌష్టికాహారం కొరకు ప్రభుత్వం చేత నెలకు 1000 లతో ఆరు నెలలకు 6000 రూపాయలు జమవుతాయని, అలాగే గళ్ళ పరీక్ష లో పాజిటివ్ వచ్చిన రోగి ఇంట్లో వారందరికీ గళ్ళ పరీక్షలు చేసి టీబి ఉంటే టీబీ మందులు ఇస్తార న్నారు. లేకపోతే ప్రివెంటివ్ అనగా ముందస్తుగా వ్యాధి రాకుండా మందులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల తో పాటు డాక్టర్ సులేమాన్, జన జాగృతి సిబ్బంది, ఏఆర్ టిఐసిటిసి సిబ్బంది పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు



పరిగి మేజర్ న్యూస్: మానవసేవే మాధవసేవ అని ప్రథమ చికిత్స కేంద్రం వైద్యులు మహేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం కొడిగేనహళ్లి పంచాయితీ బిందు నగర్ దగ్గర మహదేవ ప్రథమ చికిత్స కేంద్రం వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. విపరీతమైన ఎండాకాలం ఉండడంతో తాగునీ టి సౌకర్యం కల్పించిన మహేష్ నూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభినందించారు. అనంతరం వైద్యులు మహేష్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయి మట్టికుండలో నిలువ చేసిన నీళ్లు తాగడం శ్రేష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి నాగరాజు వెంకట రెడ్డి నాగార్జున బైపరెడ్డి మారుతి రెడ్డి పాల్గొన్నారు.

## ఆకస్మికంగా మహిళ మృతి



గుడిబండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని శంకరగల్లు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు హనుమంతరాయప్ప భార్య తిమ్మక్క సోమవారం ఆకస్మికంగా మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప అక్కడకు చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు.. అనంతరం ఆమె మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేంద్ర, మాజీ వక్కలిగా డైరెక్టర్ నాగన్న, బి టి గోవిందప్ప, విరక్యాతప్ప, నాగేంద్రప్ప, స్థానిక వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## రెండవ విడత భూసేకరణను ప్రభుత్వం నిలిపివేయాలి

### – పెనుగొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందజేత



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామపంచాయ తీ పరిధిలో ఉన్న తురకవాండ్లపల్లి, జమ్మానిపల్లి, మరువపల్లి గ్రామాల రైతుల భూములను ఏపీఐఐసీ కింద రెండవ విడత భూసేకరణలను వెంటనే ప్రభుత్వం నిలుపుదల చేయాలని రైతులు పెనుగొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ ను విన్నవించారు. పెనుగొండ పట్టణంలోని సోమవారం ఆర్డీఓ ఆఫీస్ వద్ద రైతులు వినతిపత్రం ద్వారా ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం రెండవ విడతగా రైతుల నుంచి భూసేకరణ చేస్తే రైతుల కుటుంబ పోషణ కరువై, కుటుంబ పోషణ అగమ్య గోచరంగా తయారవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. తమకు కుటుంబ పోషణకు ఆదాయ మార్గం ఇచ్చే భూముల గురించి ప్రభుత్వం పునరా ఆలోచించి, భూసేకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు వినతి పత్రం ద్వారా ఆర్డీఓ ఆనంద్ కుమార్ ను విన్నవించారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని ధర్నా



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిఐటియు నాయకుల ఆధ్వర్యం లో స్వచ్ఛ భారత్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కుళాయప్ప మాట్లాడుతూ పంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుల కు పెండింగ్ లో ఉన్న 8 నెలల జీతాలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల పై రాజకీయ వేధింపులు ఆపాలి, అక్రమ తొలగింపు ఆపాలి, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులు గా గుర్తించాలని, కార్మికులకు గ్రాట్యుటీ ఇవ్వాలి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో సమ్మె చేస్తాం అని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆంజనప్ప, గంగులప్ప, లక్ష్మీ దేవి, నిర్మల, శ్రావణి, నాగమ్మ, సాలెమ్మ, భాగ్యమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి గణితం పరీక్ష

### – మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ బాలికల పాఠశాల యందు. జరిగిన పదవ తరగతి గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పరీక్షా కేంద్రాలలో 314 మంది విద్యార్థులు గణిత పరీక్షకు హాజరు కావలసి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు, ఎండ తీవ్రత దృశ విద్యార్థులకు చల్లని నీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది ని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, కూడేరు సిఐ రాజు పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు.

## విద్యుత్ టవర్ల నిర్మాణానికి భూమిపూజ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణం లో 60అడుగుల విద్యుత్ టవర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రైల్వేస్టేషన్ రోడ్ లో 70 అడుగుల రోడ్డు వెడల్పు అనుగుణంగా 60 అడుగుల ఎత్తు తో, టవర్లు నిర్మాణం పూర్తి చేయనున్న నేపథ్యంలో ప్రస్తుతం స్థానిక బైపాస్ రోడ్డు నందు 60 అడుగుల ఎత్తు తో విద్యుత్ టవర్లు నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయం ముందు బైపాస్ రోడ్డు నందు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ డిఇ భూపతి, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, టీడీపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, ఇర్షాద్ అహమ్మద్, ఆయూ బ్, అంజలి, నాగేంద్రమ్మ, నాగమణి, బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి ఆదర్శ్ నాయకులు, ఎలక్ట్రికల్ ఎ డిఈ నాగన్న, ఎలక్ట్రికల్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప భాస్కర్ అమర్నాథ్ ప్రెస్ వెంకటేష్ డైమండ్ బాబా, దుర్గా నవీన్, మంగేష్, సురేష్ నాయక్, శ్రీనివాస రెడ్డి, హరీష్, విజయలక్ష్మి, అరుణా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా

## విస్తృతంగా పోలీసు తనిఖీలు

### లైసెన్సు లేని వాహనాలు సీజ్

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి, ధర్మవరం సబ్ డివిజన్లలో డి.ఎస్.పి లు విజయ్ కుమార్, హేమంత్ కుమార్ పర్యవేక్షణలో , పుట్టపర్తి రూరల్ కర్ణాటక నాగేపల్లి , ధర్మవరం రూరల్ పరిధిలోని మండలాలు బృందావన కాలనీ ,సికేపల్లి పరిధిలోని కుంటిమద్ది గ్రామంలో సిఐ లు, ప్రభాకర్, సురేష్, శ్రీధర్ ,ఎస్సై లు , లింగన్న, కృష్ణమూర్తి ,సత్యనారాయణ, స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమం మదం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక నాగేపల్లి గ్రామంలో లైసెన్సు లేని 5, ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ సూచించారు.



## పోషణ్ బి, పడాయి బిపై అంగన్వాడిలకు శిక్షణ



కదిరి, మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాల్లో 0-3 సంవత్సరాలలోపు పిల్లలకు నవ చేతన, 3-6 సమాచార పిల్లలకు ఆదర్శిల కార్యక్రమం గురించి సోమవారం కదిరి అర్బన్ లోని అంగ న్వాడి కార్యకర్తల కు పాలిటెక్నిక్ కళాశాల లో సూపర్వైజర్ మమత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ పిడి తోట శ్రీదేవి, కదిరి సిడిపిఓ రాధిక ల ఆదేశాల మేరకు మూడు రోజులు పాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బీ, పడాయి బీ అన్న అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. శిక్షణలో ఈ సి సి ఈ, పోషణ పలు విషయాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిహారిక, లక్ష్మీదేవి, ప్రభావతి, అలివేలమ్మ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగిని ఆత్మహత్య



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలం లోని తూ పల్లి పంచాయతీ వంక పల్లి గ్రామం నందు సోమవారం సచివాల య ఉద్యోగిని రాజేశ్వరి (29) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలం లోని వేపరాల సచివాలయంలో నందు విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ గా రాజేశ్వరి విధులు నిర్వహిస్తోంది. ఈమెకు భర్త ఈశ్వరరెడ్డి, ఇద్దరు కుమారులు ఉన్నారు. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిపారు. సంబంధిత ఘటనపై రాజేశ్వరి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్చార్జ్ ఎస్సై వలి బాష తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో వందేమాతరం టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎస్సై గోపి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపి మాట్లాడుతూ వేసవి కాలంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు, బాటసారుల దాహం తీర్చడం కోసం సేవా దృక్పథంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచిదన్నారు. వందేమాతరం టీం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చలి వేంద్రం గత మూడు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తూ నాలుగో సంవత్సరం కూడా ఏర్పాటు చేసి నందుకు వందేమాతరం టీంకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వందేమాతరం టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం వద్దు : జాయింట్ కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం వద్దు అని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం" సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా క్షయ నివారణ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి వై జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి మనిషి లాలాజల తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి సోకుతుందని, క్షయపై ప్రజలు నిర్లక్ష్యం వహిస్తే అధోగతి పాలయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. లక్షణాలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం వహించకుండా సరైన సమయంలో వ్యాధిని గుర్తించి మందులు వాడితే క్షయను నివారించవచ్చు నని, క్షయ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు:2 వారాలకు మించి దగ్గు, జ్వరం, దగ్గి నప్పుడు కళ్లలో




రక్తం పడటం,శరీర బరువులో తగ్గటం,ఛాతి ఎక్స్-రే లో ఏమైనా అనుమానస్పద మరకలు,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు ఒక్క రోజు దగ్గు వచ్చిన మీ దగ్గరలో ఉన్నా గళ్ళ పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. టిబి రోగులు 2024 నవంబర్ 10 ముందుగా గుర్తించి చికిత్స తీసుకున్న వారికి నెలకి రూ.500 రూపాయిలు చొప్పున 6 నెలల పాటు ఇస్తారని,2024 నవంబర్ 1 తరువాత వచ్చి చికిత్స తీసుకుంటున్న రోగులకు నెలకి రూ.వెయ్యి చొప్పున 6 నెలల పాటు ప్రధాన మంత్రి నిక్షయ పోషణ పథకంలో ఇస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం, టిబి. ప్రోగ్రామ్ అధికారి తిప్పయ్య, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఇతర ప్రోగ్రామ్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో టిబి వ్యాధి నివారణ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి మరియు టిబి ముక్త్ భారత కార్యక్రమం లో ఎంపికైన 29 పంచాయతీలకు జాయింట్ కలెక్టర్ అవార్డులను ఉద్యోగస్తులకు పంపిణీ చేశారు.

# అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - అరటి రైతుల ఆత్మహత్యాయత్నం బాధాకరం - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఈదురుగాలులతో జిల్లాలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఈదురుగాలులతో అరటి, మొక్కజొన్న, దానిమ్మ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపో యారని తెలిపారు. అధికారిక సమాచారం మేరకే సుమారు రూ.35 కోట్లకు పైగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. యల్లనూరు, పుట్లూరు, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల పరిధిలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడం బాధాకరమన్నారు. ప్రాథమిక అంచనా మేరకే శింగనమల, తాడిపత్రి



నియోజకవర్గాల్లో సుమారు 1400 ఎకరాల్లో అరటి, బొప్పాయి, మామిడి పంట నష్టం జరిగిం దన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చేతికందాల్సిన పంట నేలనంటడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదన్నారు. ఫిబ్రవరిలో అరటి టన్ను రూ.25 వేల వరకు ఉంటే ప్రస్తుతం పూర్తిగా ధరలు పడిపోయాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో పెట్టుబ డులు కూడా దక్కే సూచనలు కనిపించడం లేదన్నారు. సమగ్రంగా నష్టం అంచనా వేసి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయి యల్లనూరు మండలం నీర్జంపల్లికి చెందిన అరటి రైతులు లక్ష్మినారాయణ, వెంగప్పలు ఆత్మహత్యకు యత్నిం చడం బాధాకరమని, ప్రభుత్వం రైతులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం.. తీరా అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పెట్టుబడి సాయం కూడా అందించలేదన్నారు. వైసీపీ హయాం లో ఉచిత పంటల బీమా పథకం ఎంతో మంది రైతాంగాన్ని ఆదుకుందని, కానీ చంద్రబాబు ఈ పథకానికి మంగళం పాడారని గుర్తు చేశారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని కోరారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

పెనుకొండ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన చెక్కులను పెనుకొండ రొద్దం పరిగి గోరంట్ల మండలాలకు చెందిన 35 మందికి 33,86,598 రూపాయల చెక్కులను అధికారం వచ్చిన ఎనిమిది నెలలోనే నియోజకవర్గంలో 93 మంది 83 లక్షల రూపాయలు పేద ప్రజలకు అత్యవసర పరిస్థితిలో మెరుగైన ఆరోగ్య సేవలు పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నిధులు ఎంతగానో ఉపయోగపడుతు న్నాయని ఆపదలో ఉన్నప్పుడు వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు ఎంతో దొహదపడతాయని, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఈ నిధులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి తమకు సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి మంత్రి సవితమ్మ కి భాదితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలో పట్టుకున్నారు..

## చనిపోతానని విద్యార్థి హంగామా

## - ఐదు నిమిషాలు రైలు నిలిపివేత

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలో పట్టు పడ్డాను.. అవమానం భరించలేను రైలు క్రింద పడి చనిపోతానంటూ ఓ విద్యార్థి సోమవారం హంగామా సృష్టించాడు. ఈ ఘటనలో రైలు సైతం ఐదు నిమిషాలు నిలిపివేశారు. ఈ ఘటన ముదిగుబ్బ మండల కేంద్రంలో కలకలం సృష్టించింది. పత్యాపురం తండాకు చెందిన ఆ విద్యార్థి స్థానిక ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటూ, పదోతరగతి పరీక్షలు రాస్తున్నాడని, సోమవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తూ స్లిప్పు తో పాటు ఉన్న విద్యార్థిని గుర్తించి మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేయడం జరిగింది. వెంటనే విద్యార్థిని బయటకు పంపకుండా విద్యార్థి తల్లిదండ్రులు వచ్చే వరకు పరీక్షా కేంద్రంలోనే పరీక్ష నిర్వాహకులు ఉంచు కొని రెండు గంటల సమయంలో అతనిని బంధువులకు అప్పగిం చారు. అనంతరం ఆ విద్యార్థి పరీక్షల్లో తనను పట్టుకు న్నారని అవమానం భరించలేనని రైలు కిందపడి చనిపోతానంటూ రైల్వే స్టేషన్ వైపు పరుగులు తీశాడు. అదే సమయంలో ధర్మవరం - మచిలీపట్నం రైలు స్టేషన్లోకి రాగా విద్యార్థి బంధువులు, ప్రజలు ఆందోళన పడుతూ స్టేషన్లోని అధికారులకు విషయాన్ని వివరించారు. రైల్వే అధికారులు సమాచారాన్ని తమ ఉన్నతాధికారులకు తెలియజేసి రైలును ఐదు నిమిషాలకు పైగా నిలిపి వేశారు. స్టేషన్ వద్దకు వచ్చిన విద్యార్థిని బంధువులు అదుపు లోకి తీసుకుని ఇంటికి తీసుకొని వెళ్ళారు. గత సుఖాంతం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ముస్లింలకు డిఎస్పి ఇఫ్తార్ విందు

కదిరి రూరల్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని దారుల్ -ఉలూమ్- పుర్కానియా మదరసా లో రంజాన్ మాస ఉపవాస దీక్ష లో ఉన్న ముస్లిం సోదరులకు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. సందర్భంగా ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ రంజాన్ అని. రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం కుటుంబం ఉపవాస దీక్ష నుండి అల్లాను వేడుకోవడం జరుగుతుందని, ఉపవాస దీక్షలలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని డీఎస్పీ తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి డీఎస్పీ ప్రార్థన ల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , ముస్లిం సోదరులు, పట్టణ ఎస్సై బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి : ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు కార్యాల యం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 60,పిటీషన్లు ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషనర్లకు చట్ట




పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ, జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ , లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫోక్స్ చట్టంపై నేడు అవగాహన సదస్సు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం ఇటుకులపల్లి పంచాయతీలోని చిన్న కుంట ఎస్టీ కాలనీలో ఫోక్సో చట్టం పై నేడు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శివ ప్రసాద్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ ప్రజలు హాజరవుతారని, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

# పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓకు అందజేసిన సిపిఐ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ నాయకులు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ముందు జరుగు కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామీ, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 42 చెరువులు, కుంటలు ఉన్నవి. అందులో గుంతకల్లు మండలంలో 9 చెరువులు, పామిడి మండలంలో 10 చెరువులు, కుంటలు, గుత్తి మండలంలో 23 చెరువులు. కుంటలు ఉన్నాయి. గతంలో వర్షాలు ఎక్కువ రావడంతో నీరుతో 42 చెరువులు, కుంటలు నిండుతుండేవి. 1095.81 మిలియన్ క్యూబిక్ ఫీడ్స్ వాటర్ నిలువ ద్వారా 5121.08 ఎకరాలు సాగు లోకి వచ్చేది. గ్రామాల్లో కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయి. దీని వల్ల నీరు నిలువ తగ్గి రైతులు, వ్యవసాయ కూలీలు నష్టపోతున్నారు. చెరువులు, కుంటలలో పూడిక, ముళ్ళపదలు తొలగించి, చుట్టూ కంచ ఏర్పాటు చేసి వర్షం రాకపోతే ఆంధ్రినివా కాలవ ద్వారా నీరు నింపాలని సిపిఐ పార్టీ గా కోరుతున్నాం. రాగులుపాడు దగ్గర తూముని ఏర్పాటు చేసి గుంతకల్లు పామిడి మండలాల్లోని గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందివ్వడానికి శిలా పలకల సంఖ్య పెరుగుతుందే తప్ప, పని మొదలు పెట్టలేదు. కావున పనులు మొదలు పెట్టమని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గుంతకల్లు పట్టణంలో ధర్మవరం, హనుమాన్ సర్కిల్, కసాపురం బ్రిడ్జిల వెంబడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉంది. వెంటనే ఇబ్బందులు తొలిగేవిధంగా మార్గాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దోనీముక్కల రోడ్డు శాఖ కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షుడు గాజుల ప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు నంద గోపాల్, సయ్యద్ భాష, నూర్ భాష, శివానంద, డైమండ్ నూర్, ఇందిరమ్మ కాలనీ కార్యదర్శి మధు, యశ్వంత్, హరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి గ్రస్తులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధి నయమవుతుందని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని, శరీరంలో ఏ భాగానికైనా వ్యాధి సోకవచ్చని సూచించారు. నాలుగు వారాలు విడవకుండా జ్వరం రావడం, గాళ్ళతో కూడిన దగ్గు ఉండడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం లాంటివి క్షయ వ్యాధి లక్షణాలుగా గుర్తు చేశారు. ఇలాంటి లక్షణాలు సోకిన బాధితులు వెంటనే వైద్యులను సంప్రదించాలని, క్రమం తప్పకుండా మందులను వాడడం వలన క్షయ వ్యాధి నయం అవుతుందని తెలిపారు. డి ఓ టి విధానంలో ఔషధాలు వాడితే త్వరగా వ్యాధి నయమవుతుందని, రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి క్షయ వ్యాధి నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్ శేఖర్, స్వర్ణలత, స్టాప్ నర్సులు, ఫార్మసిస్ట్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి జన్మదిన వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి బడుగు బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా ఉంటారని మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, రేణుమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు, అభిమానులు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు వైద్యుల సమక్షంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ఆయన అండగా ఉంటారని, ఆయన అభిమానులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి వారికి అండగా ఉండి, ఎలాంటి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటారని కొనియాడారు. ఆయన రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముష్టూర్ ఎర్రి స్వామి, కోనాపురం హనుమంతు, అన్నలయ్య రఘు, కోనాపురం ఎర్రి స్వామి, బన్నెల ఈరన్న, పురుషోత్తం, మస్తాన్, పెద్దన్న, లత్తవరం నరసింహులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జడ శ్రావణ్ కాలనీతో మేఘన దంపతులకు సంబంధం లేదు...

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురంలోని లెక్చరర్స్ కాలనీ సమీపంలో ఉన్న జడ శ్రావణ్ కాలనీకు మేఘన, వీరతేజ దంపతులకు ఎలాంటి సంబంధం లేదని కాలనీవాసులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ.. వారు ఏదైనా అనార్ధాలు చేస్తే మాకు ఎటువంటి సంబంధం లేదని, ఆమె తమ కాలనీకి సంబంధం ఉన్నట్లు ప్రచారం చేసుకుంటే చట్టపరమైన చర్యలు కోసం అధికారులను ఆశ్రయిస్తామని కాలనీ ప్రజలు తెలిపారు. చాలామంది పేదలతో అక్రమంగా డబ్బులు కూడా వసూలు చేసినట్లు వాపోయారు.

## సావిత్రి బాయ్ పూలే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినిగా మలికజాన్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సర్వేజనో సుఖినోభవంతు సంస్థవారు తమ 8 వ వార్షికోత్సవాన్ని పునస్కరించుకొని సావిత్రిబాయ్ పూలే ఉత్తమ ఉపాధ్యాయులను ప్రకటించారు. అనంతపురములోని కస్తూరిబా మునిసిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ అసిస్టెంట్ ఎస్. మలికజాన్‌ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ.. మహిళలు ఉపాధ్యాయ రంగములో రాణించడము చాలా సంతోషింజాదగ్గ విషయమన్నారు . గత 24 సంవత్సరాలు ఉపాధ్యా యురాలిగా సేవలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమములో కేంద్ర సెన్సర్ బోర్డు సభ్యులు మంద డి కృష్ణారెడ్డి, కేంద్ర నాటక మండలి ఛైర్మెన్ భారతి, సరస్వతి ఉపసకులు దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.

## శ్రీ కాశిఈశ్వర స్వామి కోదండ రామ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని ఒకటో రోడ్డు నందు గల శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు అనంతపురం జిల్లా దేవాదాయ సహాయ కమీషనర్ ఏ.అది శేషు నాయుడు ఆదేశాల మేరకు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం ,అయ్యప్ప స్వామి అలయముల హుండీ లెకించగా 8,02,753లు వచ్చినది. గత12 నెలలు కిందట 7,34,521వచ్చినది గతం కంటే 68232 లు అధికము హుండీ ఆదాయం పెరిగినది . అని సహాయ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి శోభ తెలిపారు. కార్యక్రమంలో ,అనంతపురం డివిజన్ దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ ఎమ్. వన్నూర్ స్వామి, పరమేష్ ,దేవాలయ కమిటీలు మరియు కెనరా బాంక్ సిబ్బంది ,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి రూ.25,516 విరాళం

### కోటన్ కారి బాలాజీ రావ్, నాగుబాయీ దంపతులు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ప్రసిద్ధి చెందిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన కోటన్ కారి బాలాజీ రావు, నాగు బాయి,దంపతులు, సోమవారం సంగమేశ్వర స్వామి ఆలయంలో 25,516 నగదు ను ఆలయ అభివృద్ధి నిర్వహకులకు అందజేశారు, ఈ సందర్భంగా బాలాజీరావు మాట్లాడుతూ.. సంగమేశ్వర స్వామి ఆశీస్సుల తో నా వంతు సహాయం గా ఆలయ అభివృద్ధికి నగదును అందజేశాను, అని తెలిపారు. అనంతరం ఆలయ పూజారి మహేష్ స్వామి బాలాజీ రావు కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో, బాలాజీ రావు కుటుంబ సభ్యులు, చెన్నకేశవరావు, శారదా భాయి, తనుశ్రీ, యశ్వంతరావు, కూడేరు ఎంపీటీసీ భర్త రామాంజనేయులు, అంకే రమేష్, అంకె సంగప్ప, అమిద్యాల రాము,మల్లికార్జున, కుమ్మర వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ గ్రామపంచాయతీ సీల్డ్ టెండర్లు రేపటికి వాయిదా

### పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సీల్డ్ టెండర్లు రేపటికి వాయిదా వేస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. షీల్డ్ టెండర్లు కు సంబంధించిన వివరాలను సోమవారం ఆయన విలేకరులకు వెల్లడించారు. నిన్నటి రోజు నిర్వహించిన సీల్డ్ టెండర్లు అనివార్య కారణాలతో అర్థాంతరంగా నిలిపివేసినట్లు తెలిపారు. పంచాయితీకి ఆదాయాన్ని సమకూర్చే వనరులు బస్టాండు, దినసరి మార్కెట్, మేకలు, గొర్రెల మార్కెట్, కసాయి అంగళ్ళు, పాయిఖాన కు సుంకము వసూలు చేసుకునేందుకు 2025 -26 ఏడాదికి అంటే ( 2025 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2026 మార్చి 31 వ తేదీ వరకు ) హక్కులు కల్పించేందుకు రేపు 2025 మార్చి 26వ తేదీ ఫీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి తెలిపారు. బుధవారం ఉదయం 10:00 నుంచి 2 గంటల వరకు షీల్డ్ టెండర్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి డిపాజిట్ స్వీకరించనున్నట్లు తెలిపారు. 1గంట వరకు డిపాజిట్లు కట్టించుకొనబడునని, మధ్యాహ్నం 2 గంటలలోపు టెండర్ బాక్స్ నందు షీల్ట్స్ టెండర్లు వేయాలని సూచించారు. 2గంటలు ముగిసిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ టెండర్ వేయుటకు అనుమతి ఉండాలని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడునని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. సకాలంలో టెండర్ దారులు టెండర్లు వేయాలని ఆయన కోరారు.

## జేఏసీ నుంచి తప్పుకున్న కొడవండ్ల నరేష్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న తాను వ్యక్తిగత కారణాలచేత తప్పుకుంటున్నట్లు కొడవండ్ల నరేష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఓబుళరాజుకు లేఖను అందజేశారు. జేఏసీ అభివృద్ధి కోసం తాను శ్రమించానని, కొన్ని అనివార్య కారణాల వల్ల జేఏసీ నుంచి వెళ్తున్నట్లు తెలిపారు. అయితే జేఏసీ నుంచి తనకెలాంటి ఇబ్బందులు లేవన్నారు. తన నిర్ణయం మేరకు ఏసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ నుంచి తొలగిపోతున్నట్లు పేర్కొన్నారు.



## అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతన్నలకు భరోసా ఇవ్వలేరా?

**– ఆత్మహత్యకు పాల్పడిన రైతులను తక్షణం ఆదుకోవాలి**

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అకాల వర్షాలకు అనంతపురం జిల్లాలో పండ్ల తోటల రైతులు సర్వం కోల్పోయి అప్పులు బాధలతో ఆత్మహత్యకు ప్రయత్నిస్తే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు భరోసా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. రెండు రోజుల కిందట అకాల వర్షాలకు ఎల్లనూరు మండలంలోని నీర్జంపల్లికి ఇద్దరు పండ్ల తోట రైతులైన లక్ష్మీనారాయణ, చిన్న వెంగప్పల ఆదివారం తమ పొలం లోనే పురుగుల మందు తాగి ఆత్మ హత్యలకు పాల్పడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను సోమవారం పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్,శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్,రాష్ట్ర కౌలు రైతుల సంఘం అధ్యక్షులు ఎ. కాటమయ్య, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జునలు పరామర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులెవ్వరు అధైర్యపడవద్దని కోరారు. ప్రకృతి నష్టపరిచినప్పుడు ప్రభుత్వం ద్వారా పరిహారం ఇప్పించడానికి రైతులకు అండగా ఉంటుందని గుర్తు చేశారు. ఆత్మహత్యాయత్నం చేసిన లక్ష్మీనారాయణ , చిన్న వెంగప్ప అనే రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టనష్టాలకోర్చి పంటలు పండించి అప్పులు తీర్చుకోవాలని ఆశించిన రైతుకు అకాల వర్షాలు నష్టాలు తెచ్చి పెట్టాయని ప్రభుత్వం కూడా స్పందించాలని సూచించారు. పదేళ్లుగా రైతులు అనేక పోరాటాలు చేస్తున్నా మోడీ ప్రభుత్వం వారిపట్ల కరుణ చూపడం లేదని మండిపడ్డారు.

కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరితో ముందుకు వెళ్తుంది అన్నారు. అనంతపురం జిల్లాలో ఉద్యాన రైతుల కష్టాలను వివరిస్తూ ముఖ్యమంత్రి కి లేఖ రాస్తానని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల కష్టాలు ఏ స్థాయిలో ఉన్నాయో గుర్తించి కష్ట, నష్టాలను అంచనా వేసి నివేదిక రూపంలో తీసుకొని తక్షణ ఉపశమనం అందేలా పరిహారం అందించాలని రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్,సిపిఐ నగర సహాయ కార్యదర్శి బి.రమణయ్య, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి తదితరులు ఉన్నారు.

## గుండె పోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

**– నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలవ**



రాయదుర్గం, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం గొల్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాయదుర్గం పట్టణం, సెయింట్ పాల్ పాఠశాల ఏరియాకు చెందిన మురహరి (62) గుండెపోటుతో ఆకస్మికంగా సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పలువురు టీడీపీ నాయకులతో కలిసి మృతుడి స్వగృహం చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజ్ఞాశాలి, నిగర్వి, క్రమశిక్షణకు మారుపేరుగా మంచి వ్యక్తిత్వం కలిగిన విద్యావేత్త అకాలమరణం బాధకలిగించిందన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సేవాసమితి అధ్యక్షులు బండి కిష్టప్ప కూడా వాల్మీకి సంఘం నాయకులతో కలిసి వెళ్లి మురహరి భౌతికాయానికి నివాళులర్పించారు.

## చలివేంద్రంను ప్రారంభించిన ఎంపీడీఓ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో చలివేంద్రంను ఎంపీడీఓ భాస్కర్,పంచాయతీ కార్యదర్శి లీలారాణి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ వేసవిలోని ప్రజల దాహార్తి ని తీర్చే విధంగా శింగనమల పంచాయితీ సిబ్బంది తాగునీరు అందించడానికి చలివేంద్రంను ప్రారంభించడం సంతోషకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ డైరెక్టర్ యం. ఆదినారాయణ, పంచాయితీ సిబ్బంది, టిడిపి నాయకులు వెంకటేష్ ,డీలర్ మసూద్ వలి,డీలర్ సత్యనారాయణ,ఎరికలప్ప,బెస్త పాపన్న,నన్యసాబ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ వెంకటపతిపై పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలి

**– రూమర్స్ సృష్టించిన జులాయిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో మా ప్రిన్సిపాల్ పై కొందరు ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా లేనిపోని నిందలు వేసి వీడియోతో రూమర్స్ సృష్టించి అక్రమ కేసు బనాయించారని కదిరి ఎస్.కె.ఎల్.ఎన్.ఎస్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం పుట్టపర్తి పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్కేఎల్ఎన్ఎస్ అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు తల్లిదండ్రులతో హాజరై ప్రిన్సిపాల్ వెంకటపతి పై పెట్టిన కేసును కొట్టివేయాలని పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రిన్సిపాల్ విద్యార్థులతో ఎప్పుడు తప్పుగా ప్రవర్తించలేదని తెలిపారు. హెూలీ పండుగ రోజు కూడా విద్యార్థుల కోరిక మేరకే కళాశాల నిర్వహించారని, అందులో భాగంగా విద్యార్థినీలు బలవంతం చేస్తేనె హెూలీ కార్యక్రమంలో పాల్గొన్నారని సూచించారు. ఆ సందర్భంలో ఒక విద్యార్థిని చేతులు పట్టుకొని బురద గుంటలో వేయడం జరిగిందన్నారు. ఈ దృశ్యాన్ని గుర్తుతెలియని వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టి రూమర్స్ సృష్టించారని పేర్కొన్నారు.ఒకవేళ ప్రిన్సిపల్ దురుద్దేశంతో మమ్ములను తాకి ఉంటే వెంటనే విద్యార్థినీలు గాని, తల్లిదండ్రులు గాని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.కానీ మా ప్రిన్సిపల్ వల్ల మాకు ఎప్పుడేగాని ఎటువంటి ఇబ్బంది కూడా కలగలేదని చెప్పారు. కొంతమంది ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా తప్పు దారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి పోలీస్ ఉన్నతాధికారులు పూర్వాపరాలు విచారించి ప్రిన్సిపల్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని విద్యార్థినిలు కోరారు.

# టిబి రహిత భారతదేశం మన లక్ష్యం

**– టిబి దేశం నుంచి తరిమికొడదాం – అవగాహనతోనే టిబి నిర్మూలన**

**– ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు**






అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాల శ్వాసకోస వ్యాధుల విభాగం, సామాజిక వైద్యశాస్త్ర విభాగం, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ టిబి దినం సందర్భంగా క్షయ వ్యాధి పైన అవగాహన సదస్సు మరియు ర్యాలీ ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద జరిగిన అవగాహన సభలో సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు ఆచార్య డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరూ సురక్షితంగా ఉండే వరకు ఎవరు సురక్షితంగా ఉండరని,అందుకే ఏ ఒక్కరికి టిబి రాకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, బిసిజి టీకా వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలని, ఎవరైనా రెండు వారాలకు మంచి దగ్గు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి గల పరీక్ష కేంద్రంలో టిబి నిర్ధారణ చేసుకున్న తర్వాత ఉచితంగా అందించే డాట్స్ చికిత్సను తీసుకోవాలని,టిబి గాలి ద్వారా సంక్రమించే జబ్బు అని, అది ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరిలో అయినా ఉండవచ్చుని అందుకే వ్యాధి గ్రస్తులు గాని,పక్కన ఉన్న వారు గాని మాస్కులను ఎప్పుడూ వాడడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చుని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ సరళ, రెస్పిరేటరీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలతలు మాట్లాడుతూ టిబి మందుల నిరోధకతను కలిగిన బ్యాక్టీరియా అని అందుకే మనకు ఏ మందు పని చేస్తుంది, ఆ మందు ఎంత మోతాదులో తీసుకోవాలి, ఎన్ని నెలలు తీసుకోవాలి అన్న విషయాలను అన్ని ప్రభుత్వ కేంద్రాలు లేదా మీ దగ్గరలోని ఆసుపత్రిలో ఉన్న టిబి డాక్టర్ ను అడిగి తన పర్యవేక్షణలో మందులను వాడడం ద్వారా ఆరు నెలలలో ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించగలమని తెలిపారు. టీబీ ఓడిపోవాలని దేశం గెలవాలని, టిబి నిర్మూలించడం సామాజిక బాధ్యత అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెస్పిరేటరీ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ రామస్వామి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్, సహాయ ఆచార్యులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ సౌజన్య లక్ష్మి, ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ ఆచార్య డాక్టర్ శంకర్, అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు,డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, మైక్రో బయాలజీ ఇన్చార్జి డాక్టర్ సరోజ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, రెస్పిరేటరీ మెడిసిన్ జూనియర్ రెసిడెంట్ లు డాక్టర్ నఫీసా, డాక్టర్ సాయి తరుణ్, డాక్టర్ స్వప్న మాధురి, డాక్టర్ సునంద,డాక్టర్ రామ్సి,2024 బ్యాచ్ మెడికోలు, వివిధ కళాశాల నర్సింగ్ విద్యార్థినిలు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ మెడికల్ కళాశాల నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్దకు చేరుకుని అక్కడ మానవహారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ం

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాల ఆహారం ఎంతో ముఖ్యమని మిల్లెట్ మాన్ ఆఫ్ ఇండియా గా పిలవబడే వ్యక్తి డాక్టర్ ఖాదర్ వలి అన్నారు. సోమవారం స్థానిక యస్వీ డిగ్రీ ,పిజి కళాశాల లో ఆహార శాస్త్రం, జీవ సాంకేతిక శాస్త్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పై అవగాహన సదస్సు కు అయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఖాదర్ వలీ మాట్లాడుతూ చిరుధాన్యాలు ప్రాచీనకాలం నుంచి మానవ పరిణామక్రమంలో ప్రముఖ పాత్ర పోషించాయని వర్షాభావ, ఎడారి ప్రాంతంలో ఈ ధాన్యాలు మానవులకు, పశువులకు ముఖ్య ఆహారం అన్నారు. విశ్రాంత ఆచార్యులు వై.గంగిరెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఎన్నో రకాల పోషక విలువలు ఉన్నాయని ఇందులో ఎక్కువగా ఫైబర్, ప్రోటీన్స్ ఉండడంతో పాటు గ్లూటెన్ రహిత గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.నరసింహారెడ్డి విశ్రాంత ఆచార్యులు కామర్స్ విభాగం ఆర్ట్స్ కళాశాల అనంతపురము మాట్లాడుతూ పౌష్టికాహార భద్రతను నిర్ధారించడంలో చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. చిరుధాన్యాలు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ ,ఆహార శాస్త్రం , జీవ సాంకేతిక శాస్త్రం అధ్యాపకులు యస్.రిజ్వానా బేగం,టి.సుదర్శన్ రెడ్డి,జి.సాయి ప్రీతీ,బి.నాగ ప్రతిమ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి : ఏఐటియుసి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యుత్ మీటర్ రీడర్లకు విద్యార్హత దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖలోనే ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు.విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ శాఖను నమ్ముకొని మీటర్ రీడర్లు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తుంటే స్మార్ట్ మీటర్లు పేరుతో రోడ్డున పడేయడం సరైందికాదన్నారు,పూర్తిగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే మీటర్ రీడర్ల విద్యార్హతను బట్టి విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు,ఇప్పటివరకూ కాంట్రాక్టర్లు పీసురేటు లెక్కన ఇవ్వాల్సింది ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారన్నారు, కార్మికులకు న్యాయంగా కట్టాల్సిన ఈపిఎఫ్ సొమ్ము కూడా సరింగా కట్టలేదన్నారు,ఎస్క్రో అకౌంట్ ద్వారా రీడర్స్ కు జీతాలు ఇవ్వాలన్నారు, మీటర్ రీడర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి రాం భీమప్ప,నాయకులు సలీం, రామకృష్ణ,విజయ్,భరత్ పాల్గొన్నారు.

## బాధిత రైతులను మంత్రి హామీ

### - మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో ఆదివారం సాయంకాలం గాలివానలకు లక్షలాది రూపాయలు విలువ చేసే పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, వీటిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను అందించాలని రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశించారని.. మంత్రి ఆదేశాల మేరకు బాధిత రైతుల నుండి వివరాలు సేకరిస్తున్నట్లు నియోజకవర్గం మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ఇందుకూరు, మర్తాడు, కోడవండ్లపల్లి, కోటిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇందుకూరు గ్రామానికి చెందిన గడ్డం లోకనాథ్ రెడ్డి, ఎన్ శ్రీనివాసులు, రంగా పురానికి చెందిన సురేందర్ నాయుడు, చిత్రవారిపల్లి బాబు, వెంగముని తదితర రైతుల పంట పొలాలను పరిశీలించి రైతు ల నుంచి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని సంబంధిత అధికా రులతో చర్చించి బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, నాయకులు గడ్డం ఓబిరెడ్డి, కృష్ణమూర్తి, చిన్న కోట్ల చంద్ర, భాస్కర్ నాయుడు, ఫణీంద్ర, లక్ష్మీనారాయణ, ఈదులపల్లి కృష్ణారెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ,బాలికల పాఠశాలలలో పదో తరగతి పరీక్షలను మండల తాసిల్దార్ షాబుద్దీన్ తనిఖీ చేశారు పరీక్ష కేంద్రంలో మెడికల్ మరియు పోలీస్ సిబ్బందితో మాట్లాడారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేష్, శిరీష , సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు







# ఆసుపత్రిలో పార్కింగ్ కష్టాలు!

### - అవస్థలు పడుతున్న రోగులు - పట్టించుకోని అధికార యంత్రాంగం

### - అధికారులను తప్పుదోవ పట్టించడంలో ఘనులు - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆదాయానికి గండి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఉన్న ఏకైక అత్యంత పెద్ద ఆసుపత్రి. ఇది కేవలం మాటలకే పరిమితం. ఇక్కడ పార్కింగ్ చేయాలంటే అష్ట కష్టాలు పడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంటుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు కనీసం పార్కింగ్ కూడా స్థలం లేకుండా అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రతి రోజు రోగులు వారి సహాయకులు ఇక్కడ చికిత్సలు పొందుతున్న వారిని పరామర్శించేందుకు వచ్చే ముఖ్య నాయకులు నేతలు ఎవరు వచ్చినా అవస్థలు పడనిదే వెళ్ళని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పార్కింగ్ ఒక మంచి ఆదాయ వనరు కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొన్నేళ్ల నుంచి కనీసం ఒక్క రూపాయి కూడా రాకుండా ఇస్తాను సారంగా వ్యవహారం కొనసాగుతున్న అధికారులంలో మాత్రం ఏం మాత్రం రవ్వంతైనా మార్పు రావడం లేదు. అంతే కాదండి జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించడంలో వీరు అత్యంత ఘనులు. ఈ ఏడాది జనవరి 30వ తేదీన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి ఆసుపత్రిని అబ్బో అమెరికా స్థాయిలో తీర్చిదిద్దుతామని అధికార యంత్రాంగం చెప్పడమే కాదు జిల్లా ఉన్నతాధికారులతో చెప్పించారు. కానీ ఇక్కడ పరిస్థితి మాత్రం దౌర్భాగ్యంగా ఉంది. కనీసం పార్కింగ్ స్థలాన్ని చూపించలేని దుర్భరమైన దౌర్భాగ్యమైన పరిస్థితి అధికారుల లో నెలకొంది. పత్రికలలో కథనాలు వచ్చిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తిన తరువాత తూతూ మంత్రంగా అలా ఇలా వ్యవహరించడం ఆ తర్వాత వాటిని వదిలేయడం వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారిపోయింది. రోగుల బాధలు వారికి ఏమాత్రం పట్టవు. పార్కింగ్ అందాలంటే రిలీజ్ అయిన సినిమాకు తొలి టికెట్ లభించినంత సంబరం పడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొని ఉంది. ఇందుకు ప్రధాన కారణం అధికారులలో చిత్తశుద్ధి లేకపోవడం ఏనంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవతో చిత్తశుద్ధితో వ్యవహరించి తగిన విధంగా పార్కింగ్ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారని రోగులు కోరుతున్నారు.

## అంబేద్కర్ భవనానికి స్థలాన్ని మంజూరు చేయండి

### - చెరుకూరి గంగులయ్య



తనకల్లు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవనానికి 2 ఎకరాల స్థలం మంజూరు చేయాలంటూ వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజన, దళిత బిసి, నాయకులతో జిల్లా కలెక్టర్, ప్రజావాణి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మాంటింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య ఆధ్వ ర్యంలో వినతి పత్రం సమర్పించారు. స్థలాన్ని మంజూరు చేయాలని ఎన్ని సార్లు విన్నవించినా స్పందించడం లేదని, కానీ ఆయన రూపొందించిన రాజ్యాంగ పలాలను అందరూ అనుభవిస్తున్నారు. అంబేద్కర్ పుట్టిన రోజు ఏప్రిల్ 14 లోపు విగ్రహంతో పాటు స్థలాన్ని కేటాయించాలని కోరారు. లేదంటే ఏప్రిల్ 14న కలెక్టరేట్లో జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని మూకుమ్మడిగా బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మూర్తి, కదిరి నియోజకవర్గం సభ్యులు రాంప్రసాద్ నాయక్, గంగాధర్, గోవిందు గోవిందు, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, సోమయ్య, లక్ష్మీనారాయణ, మూర్తి గురుస్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోనీ కోడిగేనహల్లికి చెందిన నివాసం ఉంటున్న విశ్వనాథ్ అనే వ్యక్తి చీటీలు నిర్వహిస్తూ ఇటీవలే మృతి చెందాడంతో అతని వద్ద చందా దారులుగా ఉన్నవారికి చెల్లించవలసిన సొమ్ము చెల్లించకపోవడంతో కుటుంబ సభ్యులు మోసుకోకపోవడంతో చందాదారుడు కొడిగేనహల్లి పంచాయతీ మారుతి నగర్ కి చెందిన రమేష్ కు చీటీల రూపంలో చెల్లించవలసిన 8,40000 ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో దివ్య జ్యోతి భూమిక నాగేంద్ర పై పరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చందాదారుల ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## మాదిగల కల నెరవేరింది...



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : దశాబ్దాలుగా రాష్ట్రం లోని మాదిగ సామాజిక వర్గం ఎదురు చూస్తున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం ఆమోదించడం ఓ విప్లవాత్మక చర్య అని, మాదిగల సంక్షేమానికి, హక్కుల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఇది నిదర్శనమని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాగే రంగనాయకులు పేర్కొన్నారు. అన్ని రంగాల లో వెనుకబడి దుర్భర జీవనం సాగిస్తూ అణగారిన వర్గాలకు చెందిన మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి, ఎస్సీ వర్గీకరణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దశాబ్దాలుగా ఉన్న తమ కల సహకారం చేయడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం మాదిగల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతుందన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంగప్ప, రవి, ఎల్ ఆర్ ఎఫ్ జిల్లా నాయకులు పెద్ద నరసింహులు, చిన్న ప్పయ్య పాల్గొన్నారు.

## లాయర్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

### - అధ్యక్షులుగా అశ్వత్ నారాయణ, ఉపాధ్యక్షులుగా హెచ్ ఎస్ కిష్టప్ప



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని లాయర్ల అసోసియేషన్ ఎలక్షన్లను మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా లాయర్ అశ్వత్ నారాయణ ఉపాధ్యక్షులుగా హెచ్ ఎస్ కిష్టకును ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రెటరీగా కెసి ఉమేష్ చంద్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్ దివాకర్, ట్రెజరర్ గా నాగరాజు, లైబ్రరీ ఇన్చార్జిగా రంగనాథ్ ను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం వారిని సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కస్తూరీబా పాఠశాలకు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి : ఎస్ఓ



పామిడి.మేజర్ న్యూస్ : పట్టణంలోని కస్తూరీబా పాఠశాల నందు 6 నుండి 11 తరగతి యందు ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కస్తూరీభా ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో 6 తరగతి నందు 40 సీట్లు,ఏడవ 7వ తరగతి నందు రెండు సీట్లు కలువని,ఇంటర్ ఫస్టియర్ యంఈసి గ్రూపు నందు 48 సీట్లలో కలవని చేర దలచుకున్నవారు దరఖాస్తులు చేసుకోవలసినదిగా ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశం మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు వికలాంగులు, తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలకు ప్రాధాన్యతగలదని ఆమె పేర్కొన్నారు.

## రేషన్ కార్డుదారులు తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలి : తహశీల్దార్



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డు దారులందరూ తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని తహశీల్దార్ బ్రహ్మయ్య తెలియ జేశారు.తహశీల్దార్ కార్యాలయంలో ఎండీయూ ఆపరేటర్లు,రేషన్ షాపుల డీలర్లతో సీఎస్ డీటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుడు తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.ఈకేవైసీ చేయించుకోని పక్షంలో వచ్చేనెల నుండి రేషన్ సరుకులు అందవని తెలిపారు. ప్రతి డీలర్ ప్రతి రేషన్ కార్డుదారునికి, ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు సరైన సమయంలో అందించేలా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎండీయూ ఆపరేటర్లు,డీలర్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ బీ , పడాయి బీ పై అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణ సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు సోమవారం కదిరి అర్బన్, రూరల్ సెక్టార్ల లోని అంగన్వాడి కార్యకర్తలకు పోషణ్ బీ , పడాయి బీ అన్న అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి ఆదేశాల మేరకు, కదిరి సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో సూపర్వైజర్ నిహారిక అధ్యక్షతన శిక్షణ ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని సూపర్వైజర్ నిహారిక, లక్ష్మీదేవి, మమత, ప్రభావతి, అలివేలమ్మ తెలిపారు. ఈ శిక్షణలో 0-3 పిల్లలకు నవ చేతన, 3-6 సంవత్సరాల పిల్లలకు ఆదర్శిల కార్యక్రమం గురించి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. అలాగే ఈ సి సి ఈ , పోషణ విషయాల్లో అంగన్వాడి కార్యకర్తలు ఏ విధంగా నమోదు చేయాలనే అంశంపై సైతం సూపర్వైజర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తో పాటు , అంగన్వాడి కార్య కర్తలు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం..



ధర్మవరం మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని రాంనగర్‌కు చెందిన రూప కనిపిం చలేదని అత్త రమణమ్మ పిర్యాదు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోమందేపల్లి నుంచి, తన భర్తతో కలిసి ధర్మవరానికి వారం రోజుల క్రితమే వలసవచ్చి మగ్గం నేసుకుంటూ జీవనం సాగించేవారు. అయితే భార్య,భర్తల మద్యచిన్నగొడవల వల్ల మనస్థాపానికి గురైన రూపా 14వ తేదీనుంచి ఇంటినుండి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి ఇంటికి రాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికిన ప్రయోజనం లేదు. దీంతో రూప అత్త ??రమణమ్మ సోమవారం పిర్యాదు చేసింది.దీంతో ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామన్నారు.

# హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపి కాలువ వెడల్పు పనులను చేపట్టాలని రైతు సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎ. హరి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం పుట్టపర్తి సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు మహాదేవ, కాటమయ్య,రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు గిరీష్, పాల్గొని ప్రసంగించారు.హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు తక్షణమే ప్రారంభించాలని పంట కాల్వల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలి,కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ పంటపొలాలకు నికరసాగు జలాలు తీసుకరావడానికి గతం నుండి అనేక ప్రతిపాదనలు చేయబడ్డాయని తెలిపారు. కాలువ వెడల్పు కోసం రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఆందోళనల తర్వాత 07-06-2021న జివో నెంబర్ 29 విడుదల చేసిందని దీని ప్రకారం 6,300 సామర్థ్యంతో కాలువ నిర్మాణం చేపడుతామని, అందుకు రూ.6,182 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేసారు. అయితే నిధులు విడుదల చేయకపోవడంతో పనులు జరగలేదని ఆరోపించారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి



ఉందన్నారు.ప్రభుత్వాలు మారుతున్న రాయలసీమ సాగునీటి వనరుల అభివృద్ధి ఆశించినంతగా జరగడం లేదన్నారు.కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేయడానికి 404,405 జీవోలను విడుదల చేసిందన్నారు, కావున రైతులకు లైనింగ్ వల్ల తీవ్ర నష్టం జరుగుతుంది, ఇప్పటికే జిల్లాలో వ్యవసాయం చేయాలంటే రైతులకు వ్యవసాయం గిట్టుబాటు గాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు లైనింగ్ వేస్తే భూగర్భ జలాలు అడగండి పోయి పంటలు పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి నెలకొంటుంది. కావున లైనింగ్ టెండర్ రద్దుచేసి కాలువ పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి రైతుల ప్రయోజనాలు కాపాడాలని ప్రభుత్వాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈకార్యక్రమంలో ఏ పి రైతు సంఘం నాయకులు సోమశేఖర్, రమణ, లక్ష్మి నారాయణ, రాజారామిరెడ్డి, సిద్దా రెడ్డి, కదిరిప్ప, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

## రెండవ విడత భూసేకరణను ప్రభుత్వం ఆపాలి

### - డిఆర్‌డిఓకు వినతి పత్రం అందజేసిన గౌడనహల్లి గ్రామ పంచాయితీ రైతులు

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తురకవాండ్లపల్లి జిమ్మానిపల్లి, అదేవిధంగా మరువపల్లి గ్రామాల రైతులు ప్రభుత్వం చేపడుతున్న రెండవ విడత ఏపీఐఐసీ భూసేకరణ ఆపాలని డి ఆర్ డి ఓ అధికారికి విన్నవించారు.. పుట్టపర్తి లోని కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం రైతులు కలెక్టర్ చేతన్ కు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పంది స్తూ మీ సమస్యను పరిశీలిస్తామని రైతులకు ఆయన సూచించారు. అనంతరం రైతులు వంద మంది పైగా రైతులు బయట ఉండడంతో ఆయన రైతుల వద్దకు డి ఆర్ డి ఓ అధికారిని పంపించి, రైతులసమస్యలు తెలుసుకోవాలని అధికారికి కలెక్టర్ చేతన్ సూచించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం రెండవ విడతగా చేపట్టిన భూసేకరణ కార్యక్రమాన్ని పునః పరిశీలించాలన్నారు. తిరిగి భూసేకరణ ప్రభుత్వం చేపడితే రైతుల కుటుంబాలు పోషణ ఇబ్బందిగా మారుతుందని, తద్వారా రైతులకు ఆత్మ హత్య లే శరణ్యం అని రైతులు తెలిపారు. ప్రభుత్వం సేకరించ



బోయే భూములలో రైతులు అప్పులు చేసి నీటి బోర్లు వేయించుకున్నామన్నారు. అప్పులు చేసి పంటలను పండిస్తున్నామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఉన్న అరకొర భూములను ప్రభుత్వం తిరిగి సేకరిస్తే రైతులకు ఆత్మహత్యలు శరణ్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే భూసేకరణ నిలుపుదలచేసి మాకు భరోసా కల్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం ద్వారా రైతులు విన్నవించారు. ఈ కార్యక్రమం లో గౌడనహల్లి పంచాయి తీ గ్రామాల రైతులు, వ్యవసాయ కూలీలు, పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి పదవ తరగతి విద్యార్థి మృతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలోని అక్కమ్మ దేవాలయం సమీపంలో ఉన్న చెక్ డ్యాం లో పదో తరగతి విద్యార్థి విశ్వతేజ సోమవారం స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు.అనంతపురం నందమూరి నగర్ కి చెందిన విశ్వతేజ పద వ తర గతి చదువుతున్నాడు. సోమవారం పదవ తరగతి పరీక్ష రాసిన విశ్వతేజ ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లారు. స్నేహితులు ఈత కొడుతుండగా విద్యార్థి విశ్వతేజ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. అనంతరం స్నేహితులు విశ్వతేజ కోసం గాలించి గ మృతదే హాన్ని వెలికి తీశారు. అనంతరం వారు పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని విగతజీవిగా పడి ఉన్న కొడుకును చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం బంధువుల సమక్షంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ నూతన కార్యవర్గం

పుట్టపర్తి. మేజర్ న్యూస్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ సూపరెండెంట్ నాగముద్దయ్యను ఎక్సైజ్ కానిస్టేబుల్స్ నూతన కార్యవర్గం సోమవారం పుట్టపర్తిలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్స్,హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కార్యవర్గంను ఏపీఎస్బీసీఎల్ మద్యం డిపో సోమల్ దొడ్డి వేదికగా ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలలో ప్రెసిడెంట్ గా బి.మోహన్, జనరల్ సెక్రెటరీగా బి.జి. రాజగోపాల్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా బి.రమేష్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్స్ గా ఏ.బాబ్జి షా మిల్ మరియు పి.కళ్యాణి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.కృష్ణ నాయక్, జాయింట్ సెక్రెటరీ హెచ్.నాగరాజు,ట్రెజరర్ గా జి. సునీత, ప్రెస్ సెక్రెటరీస్ గా ఎం. గిరీష్ కుమార్,యు.జగదీష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వెంకటరాముడు,భీమేష్ ను ఎన్నుకున్నారు.సోమవారం నూతన కార్యవర్గ సభ్యులందరూ మర్యాదపూర్వకంగా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యను, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులును పుట్టపర్తి లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.



## రెండు ద్విచక్ర వాహనాల చోరీ

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలో పలు ప్రాంతాల్లో రెండు ద్విచక్రవాహనాలు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తు కెళ్లినట్టు టూ టౌన్ పోలీసులు తెలి పారు. కొత్తపేట, రాంనగర్ కు చెందిన వేణుగోపాల్ కు చెందిన స్కూటీ, సుందరయ్యనగర్ కు చెందిన సునీత స్కూటీ ఆదివారం రాత్రి వారి ఇళ్ల ముందు పార్కింగ్ చేశారు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. అయితే వారు ఉదయం చూడగానే ద్విచక్రవాహనాలు లేకపోవడంతో టూటౌన్ పోలీసుస్టేషన్లో ఇరువురు బాదితులు పిర్యాదు చేశారు. వారిపిర్యాదు మేరకు కేసు బినమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా హెూంమంత్రి అనిత జన్మదిన వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత ఆధ్వర్యంలో రాష్ట్ర హెూంమంత్రి వంగల పూడి అనిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత చిత్ర పటాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా హేమలత మాట్లాడుతూ పలు పథకాలు అమలు చేస్తోందని, బాలికలు ఆరోగ్యవంతంగా, సురక్షితంగా, నాణ్యమైన ఉన్నత విద్య పొందడానికి చర్యలు చేపట్టిందన్నారు. మహిళలు, బాలికల సంరక్షణ కోసం రాష్ట్ర హెూంమంత్రి అనిత పలు కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, హెూం మంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల సూరి, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామర్స్ విభాగంలో దుబ్బా శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం లోని కామర్స్ విభాగంలో పరిశోధన చేసిన దుబ్బ శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రొఫెసర్ డి ఆంజనేయులు పర్యవేక్షణలో (స్వయం సహాయక బృందాల పనితీరు వాటిపై విశ్లేషణాత్మక అధ్యయనం) పర్ఫార్మెన్స్ ఆఫ్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఆన్ అనలిటికల్ స్టడీ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ అంశంపై పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ను ప్రచురించారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ఎస్కేయూలో విద్యార్థి నాయకుడిగా పలు విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో అప్పటి వర్సిటీ వీసీ పలు ఇబ్బందులకు గురిచేసిన వాటిని అధిగమించి డాక్టరేట్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా బోధన బోధనేతర ఉద్యోగులు మిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు



అనంతపురం , మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని.. ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు వైసీపీ యువ నాయకులు ఆసిఫ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి యువ నాయకులు ఆసిఫ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాస దీక్షలో విరిమింపజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు స్వయంగా ఆయన భోజనం వడ్డించారు. వారితో కలిసి భోజనం కూడా చేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి : ఎంపీడీఓ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా పని చేస్తున్న అధికారులు అందరు మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మండల అభివృద్ధికి ప్రతి శాఖ అధికారి కృషి చేయాలని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. ఈ సందర్భంగా శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారాంతపు సర్వేలకు హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేశామని తెలిపారు. అందులో భాగంగా గత ఆరువారాల నుంచి సర్వేకు హాజరుకాని మరియు సమావేశాలకు హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేసినట్లు తెలియజేశారు. హార్టికల్చర్ అధికారిణికి, విద్యుత్ శాఖ అధికారికి మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారికి మెమోలు జారీ చేసినట్లు తెలియజేశారు. సచివాలయ సిబ్బంది అటెండెన్స్ 100 శాతం ఉండాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. సర్వేలలో పాల్గొనడంతో పాటు వీసీకి ప్రతి ఒక్క మండలాధికారి తప్పకుండా హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు ప్రారంభం

- రవణం స్వామి నాయుడు ఆదేశాలు.. భవాని రవికుమార్ సూచనలతో ప్రత్యేక కార్యక్రమాలు
- అనంతపురం వరధాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు
- రామ్ చరణ్ పేరిట సింధూరార్చన.. వేద పండితుల ఆశీర్వచనాలు






**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు.. రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనలతో నాలుగు రోజులపాటు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా సోమవారం అనంతపురం కోర్టు రోడ్డు వరధాంజనేయ స్వామి దేవాలయంలో రామ్ చరణ్ యువశక్తి ఫౌండర్ శివ చెర్రీ, జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామ్ చరణ్ పేరిట స్వామివారికి సింధూరార్చన చేయించారు.
ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వచనాలు పలికారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం సీనియర్ నాయకులు చంద్రమౌళి, కాయగూరల లక్ష్మీప్రసాద్, షామీర్, జెకె రమేష్, రామ్ చరణ్ అభిమానులు శేషాద్రి కృష్ణ చరణ్, వెంకీ, కళ్యాణ్, కిషోర్, భరత్, కృష్ణవంశీ, వినయ్, వంశి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.